# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 19 మే 2024 | సంపుటి: 17 సంచిక: 68 పేజీలు: 12 వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:40 PM.దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్నికల్లో భారీగా నగదు, సొత్తు స్వాధీనం

**నగదు రూపేణా రూ.849.15 కోట్లు పట్టివేత**

**వివరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**ఐదో దశ పోలింగ్‌కు ముగిసిన ప్రచారం**

**20న జరగనున్న ఐదో దశ పోలింగ్**



న్యూఢిల్లీ,మే18: లోక్‌సభ ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున డబ్బుల ను పంచే పర్వం సాగుతున్నట్లు మిగతా 2లో..

## అత్యధిక లోక్‌సభ సీట్లు గెలుస్తున్నాం

**ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి**



యాదాద్రి,మే18: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. శని వారం భువనగిరిలో ఆయన మిగతా 2లో..

## కిర్గిస్థాన్‌లో చేజారిపోతోన్న పరిస్థితి

**భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకల దాడులు**

**అల్లర్లలో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు!**

కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకోలు



బిష్కెక్,మే18 : కిర్గిస్థాన్‌లో పరిస్థితి చేజారిపోతోంది. విదేశీ విద్యార్థులు ముఖ్యంగా భారతీయ విద్యార్థులే లక్ష్యంగా అల్లరి మూకలు దాడులకు పాల్పడుతున్నాయి. కిర్గిస్థాన్‌లో మెడిసిన్ చదవడానికి వెళ్లిన తెలుగు విద్యార్థులు కూడా ప్రాణభయంతో వణికిపోతున్నారు. తమను కాపాడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన విద్యార్థులపై దాడులకు చేస్తున్నారు. ఈ హింసాత్మక సంఘటనల్లో ఇప్పటికే ముగ్గురు పాకిస్తానీ విద్యార్థులు మరణించినట్లు నివేదికలు ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ దేశాలు తమ పౌరులను ఇళ్లకే పరిమితం మిగతా 12లో..

## కేబినేట్ భేటీకి ఈసీ అనుమతి

# నిరాకరణ

## ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి

**ఈసీ అనుమతి కోసం రాత్రి 7గంటల వరకు ఎదురుచూపులు**

**సచివాలయంలోనే సిఎం, మంత్రులు, సిఎస్, అధికారులు**

**సోమవారం వరకు అనుమతి కోసం ఎదురు చూడాలని నిర్ణయం**

**లేకపోతే మంత్రులతో కలసి ఢిల్లీలో ఈసీని కలుస్తామన్న సిఎం రేవంత్**

**రైతులు, రుణమాఫీ తదితర అంశాలపై చర్చించాలనుకున్నట్లు వెల్లడి**

**కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌సి నివేదికపై సిఎం మంత్రులతో చర్చ**

హైదరాబాద్,మే18: తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేం దుకు మంత్రి మండలి సమావేశం కావా లని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల మిగతా 2లో..

## సిఎం రేవంత్‌తో సినీ దర్శకుల భేటీ

డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం 12లో

## సిఎం రేవంత్‌తో ముగ్గురు.. బిజెపి ఎమ్మెల్యేల భేటీ

**రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై వినతిపత్రం అందచేత**



హైదరాబాద్,మే18: తెలంగాణ రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న బీజేపీ నేతలు హఠాత్తుగా సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈసీ పర్మిషన్ వస్తే మంత్రి వర్గ సమావేశం నిర్వహించాలనుకున్న రేవంత్ రెడ్డి సచివాలయంలోనే ఉన్నారు. అయితే హఠాత్తుగా ఆయనను కలిసేందుకు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మిగతా 2లో..



## మురిసిన మే పుష్పం

చింతలపాలెం మే 18 (ప్రజాజ్యోతి) : ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం చింతల పాలెం మండల కేంద్రంలో వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం పకృతి ప్రియులను ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాదించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అనే ఈ అరుదైన జాతి పువ్వును భారతదేశంలో మే పుష్పం అని పిలుస్తారు. ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్, మే నెలల్లో పూస్తుంది కనుకనే దీనిని మే పుష్పంగా పిలుస్తారు. చింతలపాలెం మండల కేంద్రంలోని షేక్ గులాం హుస్సేన్ నివాసం లోని పెరటిలో ఈ పుష్పం తాజాగా పూసింది. దీనిని ఆయన ఆసక్తిగా ఫొటో తీశారు. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూచే మే పుష్పాలను గత 25 సంవత్సరాలు గా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్నికల ప్రచారంకోసమే

# పోటీకి దూరం

## రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివి



**ఇక్కడి ప్రజలతో మాకు నిరంతర సంబంధాలు**

**ఓటమి భయంతో తప్పుకున్నారన్న విమర్శలకు కౌంటర్**

**మోడీ భయంతోనే వదోదర వదిలి పెట్టారా అని ఎదురుప్రశ్న**

**మీడియ సమావేశంలో ప్రియాంక సూటిగా సమాధానాలు**

**రాయబరేలితో మాకు చిన్ననాటి అనుబంధం**

సోదరితో సంభాషణలను ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్

న్యూఢిల్లీ,మే18: ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే మిగతా 2లో..

## బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

**అప్పుడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు**

**అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం**

**అధికారంకోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యంకాని హామీలు**

**అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం**

**పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం**

అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ

అంబాలా/ముంబై,మే18: కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ



శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా మిగతా 2లో..



## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

### సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం



**లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం**

**వరద నీటితో పొంగిపొర్లుతున్న నాలాలు**

**హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు**

**అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**

**ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరువాన**

**బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్**

**వాతావరణశాఖ వెల్లడి**

**తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

**అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం**

**సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం**

హైదరాబాద్,మే18: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం దంచి కొట్టింది. మధ్యాహ్నం నుంచి కూడా వాతావరణం చల్లబ డి ఉండగా, సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నగరం తడిసిముద్దయ్యింది. భారీ వర్షం కురవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయమయ్యాయి. నాలాలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వరద నీరు భారీ గా వచ్చి చేరింది. పలు చోట్లా వాహనాలు నీటమునిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సంబంధింత విభాగాల సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితులు చక్కబెడుతున్నాయి. కాగా, నగరంలోని వనస్థలిపురం, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, నాంపల్లి, ఉప్పల్, ఖైరతాదాబాద్, ఓల్డ్ సిటీ, పంజాగుట్టా, మెహిదీపట్నం, మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలు చోట్లా భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. దీంతో ట్రాఫిక్ భారీగా జామ్ అయ్యింది. రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఇటు లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తి గా జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్లా చెట్లు విరిగిపడి రోడ్లపై పడినట్లు తెలుస్తోంది. పలు చోట్లా రోడ్లు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఇంకొన్ని చోట్లా వాహనాలు నీటమునిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. మిగతా స్టేట్ రౌండప్ లో

## టీఎస్‌ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

**చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్,మే18: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన కోసం దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమ ఆకాంక్షలను రాష్ట్ర నామకరణం ప్రతిబింబించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. విధాన పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, నోటిఫికేషన్‌లు, సర్క్యులర్‌లు, నివేదికలు , ఇతర కమ్యూనికేషన్ మెటీరియల్‌లతో సహా అన్ని అధికారిక పత్రాలు ప్రస్తుతం ప్రభుత్వ మిగతా 12లో..

## ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

**బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు**

**రెగ్గొట్టేవారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి**

**ఇండియా కూటమి చట్టబద్ధంగా పాలిస్తుంది**

**ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే**



ముంబై,మే18: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీపీ-ఎస్‌పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. మిగతా 12లో..

## టీఎస్‌ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

**అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు**

**90.18శాతం బాలికల ఉత్తీర్ణత**

**ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు,**

**75.85శాతం బాలికల ఉత్తీర్ణత**

**ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు**

హైదరాబాద్,మే18: టీఎస్‌ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్‌ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు మిగతా 12లో..



## సుచిత్ర పరిధిలో భూ వివాదం

### మంత్రి మరో 15మంది మధ్య తగవు

**భూమి తమదంటే తమదని వాదులాట**

**కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది**

**ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం**

**ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



మేడ్చల్,మే18: మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని మిగతా 12లో..

## రామమందిరం పేరుతో మోడీ రాజకీయం

### బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు

**రామాలయానికి పునాదిపడ్డదే రాజీవ్ హయాంలో..**

**కాంగ్రెస్ అప్పడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది**

**బిజెపిలా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే**

**మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**మహిళలకు ఉచిత బస్సుపై ఇంత అక్కసా**

**మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం**



హైదరాబాద్,మే18: ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. మిగతా 2లో..

## సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారిని బదిలీ చేయాలి

మందమర్రి , మే 18(ప్రజాజ్యోతి) : సుదీర్ఘ కాలంగా విజిలెన్స్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న వారిని బదిలీ చేయాలని సింగరేణి సంస్థ సీ%డ%ఎండి ని కోరుతూ సీఎంఓఏఐ అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, మందమర్రి ఏరియా అధికారులు శనివారం ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి కి



మెమోరాండం సమర్పించారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా శ్రమించి 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సీ%డ%ఎండి మార్గదర్శకత్వంలో సాధించామని, దీనికిగాను ప్రతి అధికారిని ఉద్యోగిని పేరుపేరునా అభినందించడం జరిగిందని తెలిపారు. అలాగే సిన్సియర్ గా పని చేసే ప్రతి అధికారికి అన్ని విషయాల్లో అండదండలుగా ఉంటానని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందని, కానీ ఫీల్డ్ లో పరిస్థితులు మరో విధంగా ఉన్నాయని తెలిపారు. ఎస్ టీ పి పి ఇంజనీర్ కిరిటీ ఎస్ఈ(ఓ%డ%ఎం) 2024 మే 17న పని ఒత్తిడి, విజిలెన్స్ అధికారులు ఎంక్వయిరీ వలన మరణిస్తున్నట్లు నోట్ రాసి చనిపోవడం బాధాకరమని తెలిపారు. సరైన వసతులు లేకున్నా సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా, చేస్తున్న అనాలోచిత చర్యల వలన అధికారుల ఆత్మవిశ్వాసం దెబ్బ తిని సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే ఈ విషయంపై విచారణ జరిపించి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బాధిత కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాజ్యోతి మే 18(చెన్నూరు)
కోటపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు దొబ్బల సంపత్ రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరగగా మంచిర్యాల జిల్లా పీసీసీ సభ్యుడు నూకల రమేష్, చెన్నూరు యూత్ ప్రెసిడెంట్ జాడి రాజేందర్



పరామర్శించి ఆయనకు 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జులు రెవెల్లి శ్రీకాంత్, ఎండీ నయీమ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పాత్రికేయలను బెదిరించడం చాలా దారుణం

### పాత్రికేయుడు లక్ష్మి నారాయణను బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### సారంగపూర్ ఎస్.ఐ కి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్

నిర్మల్ మే 18 ( ప్రజా జ్యోతి ):



నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండల నవ తెలంగాణ దినపత్రిక పత్రికేయుడైన లక్ష్మి నారాయణ ను బెదిరించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పత్రికేయులనే బెదిరింపులకు గురిచేయడం చాలా దారుణం అని ఆయన అన్నారు లక్ష్మీ నారాయణ నిజాయితీగా వార్తలు వ్రాస్తుంటే అవి చూసి తట్టుకోలేక ఇటువంటి బెదిరింపులు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు ఈ విషయం పై శనివారం ఆయన సారంగపూర్ ఎస్.ఐ.తో ఫోన్ ద్వారా మాట్లాడి బెదిరింపులకు గురిచేసిన వ్యక్తి పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతుల కోసం బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు

### కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్

నిర్మల్ మే 18 ( ప్రజా జ్యోతి )
గతంలో రైతులకు బేడీలు వేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం వారు. రైతులకు ఏనాడు ఆదుకోని కేసీఆర్ రైతుల పక్షాన కాంగ్రెస్ ఆదుకుంటుంది. రైతుల కోసం బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అగ్రహం వ్యక్తం చేశారు. గతం కంటే అదనంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి కొనుగోలు చేస్తున్నామని బాణావత్ గోవింద నాయక్ తెలిపారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని తడిసిన ధాన్యం కూడా కొనాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ ధర్నాలు చేయడం రాజకీయం తప్ప మరోటి కాదన్నారు. సీఎం రేవంత్ రైతు సంక్షేమ సర్కార్ నడిపిస్తున్నారన్నారు బీఆర్ఎస్



నేతలు సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు రైతులకు సీఎం రేవంత్ తీపి కబురు చెబుతారని అన్నారు కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిం డని అన్నారు. సీఎం రేవంత్ సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు కేసీఆర్ లాగా రైతుల విషయంలో మోసం చేసే సర్కార్ తమది కాదన్నారు శనివారం పత్రిక ప్రకటన లొ గత 10 ఏళ్లలో రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు రైతులకు సంకెళ్లు వేసింది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు గతంలో బేడీలు వేశారని రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం గోసపుచ్చుకుందని దాన్ని మర్చి పోలేదన్నారు వరి వేస్తే ఉరి అని అన్నారని గుర్తు చేశారు వరి సాగు చెయ్యొద్దని చెప్పి కెసిఆర్ తన ఫామ్ హౌస్ లో వరి వెయ్యలేదా అని నిలదీశారు ధర్నాల పేరుతో రైతులను మరోసారి మోసం చేసే పనిలో పడ్డారని మండిపడ్డారు యావత్ దేశంలోనే రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని రెండో స్థానానికి తీసుకొచ్చింది కేసిఆర్ అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ హవా నడుస్తుందన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబుల్ డిజిట్ స్థానాలు దక్కించుకుంటుందని దిమా వ్యక్తం చేశారు.

## అధికార మాటున రోడ్డు స్థలానికి గండి

- మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న వెంచర్లు
- రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ప్లాట్ల ఏర్పాటు
- నిద్రవస్థలో అధికార యంత్రాంగం

ప్రజాజ్యోతి మే 18(చెన్నూరు)
అధికార మాటున మున్సిపల్ నిబంధనలను తుంగలో తొక్కి, రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసినట్లు స్థానికంగా



చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే చెన్నూరు శివారులోని సర్వే నెం 583, 584, ,585లో అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత వెంచరు ఏర్పాటు చేస్తుండగా, జోగినీ కాలనీకి వెళ్లు రోడ్డును దాదాపు 30 ఫీట్ల మేర ఆక్రమించి ప్లాట్ల ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలో 50ఫీట్ల రోడ్డు నిర్మాణం చేసేందుకు పనులు సైతం మొదలు కాగా, ఇప్పటి ఎమ్మెల్యే అట్టి రోడ్డు పనులను నిలిపివేయగా అదనుగా భావించి అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసాడని, వెంచర్ ఏర్పాటు చేసేందుకు గానూ అధికార పార్టీకి చెందిన మరో నేత ఎమ్మెల్యే పేరున 15శాతం వాటా డిమాండ్ చేస్తున్నాడని, రోడ్డు వెడల్పు 50ఫీట్లకు పెంచేందుకు సమీప ప్రజల నిర్మాణాలను సైతం బలవంతంగా తొలగించిన మున్సిపల్ అధికారులకు అధికార పార్టీ నేత ఆక్రమించిన రోడ్డు స్థలం కానరావడం లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకొని, రోడ్డు స్థలానికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

**రోడ్డు స్థలానికి రక్షణ కల్పించాలి**
**– గోపినాథ్, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి**

అధికార పార్టీకి చెందిన ఓ బడా నేత మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వెంచరును ఏర్పాటు చేశారు. రోడ్డు వెడల్పు 50ఫీట్లకు




పెంచేందుకు గానూ గతంలో అమాయక ప్రజల నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ అధికారులు నేడు అధికార పార్టీ అండదండలతో రోడ్డును దాదాపు 30ఫీట్ల మేర ఆక్రమించి ప్లాట్ల ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు మామూళ్ళ మత్తులో అక్రమార్కులకు కొమ్ము కాస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన వెంచరుపై చర్యలు తీసుకొని రోడ్డు స్థలానికి అధికారులు రక్షణ కల్పించాలి. లేని పక్షంలో మున్సిపల్ అధికారుల అలసత్వాన్ని జిల్లా కలెక్టర్ ముందు ఎండగడతాం.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం**
**– గంగాధర్, మున్సిపల్ కమిషనర్ చెన్నూరు**

రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వెంచర్ ఏర్పాటు చేసిన విషయం మా దృష్టికి రాలేదు. ఎన్నికల నేపథ్యంలో వెంచరుపై దృష్టి సారించలేదు. రోడ్డు ఆక్రమణ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

## ఈ చెట్లు ఎవరు పెట్టారో...వారు చల్లగుండా

నేరడిగొండ మే 18(ప్రజా జ్యోతి ): రకరకాల కారణాల వల్ల పచ్చదనం రాను రాను కనుమరుగవుతుంది, ప్రభుత్వాలు ప్రతి ఏడాది మొక్కలు నాటే కార్యక్రమం అంటూ హడావిడి చేయడం తప్ప, ఎన్ని చెట్లు కొట్టేస్తున్నాం అని పట్టించుకోకపోవడం చూస్తూనే ఉన్నాం. ప్రకృతితో



మమేకమై జీవనం కొనసాగించాలంటే వృక్ష సంపదకు నష్టం వాటిల్లకుండా ఉండాలని ప్రకృతి ప్రేమికులు చెప్తూనే ఉన్నారు, గత కొన్ని రోజులుగా గ్లోబల్ వార్మింగ్ వల్ల ఓజోన్ పొర దెబ్బతిని ఉదయం పూటనే భానుడి భగభగకు విలవిల లాడిన జనజీవనం తుఫాను ప్రభావం వడగాల్పుల రూపంగా ప్రకృతి విధ్వంసం జరగడం చూస్తూనే ఉన్నాం దీనికి కారణాలు మొక్కలను పెంచకపోవడం ఉన్న వృక్ష సంపదను కాపాడుకోలేకపోవడం జరుగుతుందని ప్రకృతి ప్రేమికులు అంటున్నారు, మండలంలోని బుర్కపల్లి నుండి మహబూబ్ ఘాట్ జాతీయ రహదారి వెంబడి ఎప్పుడో నాటిన మొక్కలు ఇప్పుడు వృక్షాలుగా మారి రోడ్డుకు ఇరువైపుల చల్లదనాన్ని ఇస్తూ ఎండ వేడిమి కి వచ్చి పోయే ప్రయాణికులు చెట్ల క్రింద సేద తీరుతున్న సందర్భాలలో ఎవరో పెట్టారు ఈ మొక్కలను వారి కడుపు చల్లగుండా మేము ఎండ తాకిడికి అనుభవిస్తున్న వేడి వల్ల నిలువ ప్రకృతి నీడను ఇస్తున్న ఈ వృక్షాలు ఆనాడు పెద్దలు నాటిన (చేసిన) పుణ్యఫలమే ఈనాడు మేము అనుభవిస్తున్నామని రహదారి గుండా వెళ్లే పాదాచారులు, ప్రయాణికులు, మోటార్ సైకిల్ రైడర్స్, కార్లలో కుటుంబాలతో ప్రయాణించే ప్రయాణికులు వారిని జ్ఞాపకం చేస్తూ సేద తీరడం వారి ఆనందాలకి అవధులు లేకుండా సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుంది ఈ రహదారి గుండా దాదాపు ఒక్క వంద చెట్ల వరకు వాంకిడి గ్రామం నుండి మహబూబ్ ఘాట్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉండడం చల్లని నీడను సమాజానికి అందించడం వారిని గుర్తు చేసుకోవడం.రోజుకు ఒక మొక్క మనల్ని ఆరోగ్యంగా, ధనవంతులుగా జ్ఞానవంతులుగా చేస్తుందని వృక్షాలను కాపాడాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## టీఎస్పీఎస్సీ గ్రూప్ వన్ పరీక్ష లకు ఏర్పాట్లు చేయండి

### టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి)
టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చే యాలని తెలంగాణ పబ్లిక్ సర్వీ స్ కమిషన్ చైర్మన్ ఎం మహేం దర్ రెడ్డి ఆదేశించారు.జూన్ 9 న నిర్వహించనున్న తెలంగాణా స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి ఎస్ పి ఎస్ సి) గ్రూప్1 ప్రిలిమి నరీ పరీక్షల ఏర్పాట్ల పై టిఎస్ పి ఎస్ సి ఛైర్మన్ ఎం. మహేంద ర్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, నోడల్ అధికారులతో నిర్వహిం చిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదిలాబాద్ జిల్లా పాలనాధికా రి రాజర్షి షా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఛైర్మన్ మ హెందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు చేయాలని, పకడ్బంది పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా చూడాలని అన్నారు. గ్రూప్ 1 పరీక్ష ఉద యం 10.30 నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ఉం టుందని తెలిపారు. ఈ సంద ర్భంగా పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఉదయం 9.00 గంటల లోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 9.30 గంటలకు బయోమెట్రిక్ హాజరు మొదలవుతుందని అ న్నారు. పరీక్ష ప్రశాంతంగా పా రదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని సూచించారు. ఎలాం టి తప్పిదాలు జరగకుండా చూ సుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశా రు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుం డా అన్ని వసతులు కల్పించా లని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చే సుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూ చించారు. సెల్ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమ తించవద్దని ఆదేశించారు. కలె క్టర్లు,పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆ యా పరీక్ష కేంద్రంలో తగిన బం దోబస్తు ఏర్పాటు చేసేలా చర్య లు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు,



ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచా లని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రా లకు వాటిని జాగ్రత్తగా తీసుకె ళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇ న్ టైంలో చేరేలాచూడాలని సూచించారు. జిల్లా పాలనా ధికారి రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష కు 18 కేంద్రాలను, రీజన ల్ సెంటర్ 1 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 6, 729 మంది అభ్యర్థులు పరీక్ష కు హా జరుకానున్నారని, ఇందుకు సం బంధించి రూట్ ఆఫీసర్లు 5 గు రు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లు, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వా డ్ బృందాలు, తదితర సిబ్బంది ని నియమించడం జరుగుతుం దని, 144 సెక్షన్ అమలు, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటి, పరీ క్షా కేంద్రం లో అన్ని మౌళిక వస తుల ఏర్పాట్లు చేయడం జరు గుతుందని తెలిపారు. ఈ గూ గుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.శ్రీనివాస్ పా ల్గొన్నారు.

## నిర్మల్ లో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నిర్మల్ మే 18 ( ప్రజా జ్యోతి ):
ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్మల్ లో ఘనంగా జరిపారు. శనివారం రోజు స్థానిక విజయ పాతలోజికల్ లాబొరేటరీలో సాయంత్రం నాలుగు గంటలకు కేక్



కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.డాక్టర్ శేఖర్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా నిర్మల్ మరియు పరిసర ప్రాంతాల మానసిక వ్యాధిగ్రస్తులకు చికిత్స చేస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపారని, విద్యార్థులకు విద్యా వికాసం పై అవగాహన కల్పించారని, మూఢనమ్మకాలపై అవగాహన సదస్సులో పాల్గొని అవగాహన చేశారని, వివిధ రకాల మానసిక వైద్య ఆరోగ్య శిబిరాలలో పాల్గొని వైద్య సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దయాగ్నస్టిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల హనుమంతు, లయన్స్ క్లబ్ ఆఫ్ నిర్మల్ సభ్యుడు ఎంవి రమణ , వైద్యులు భక్తాదాస్, శివ చంద్ర ప్రసాద్,రమేష్, సంపత్, సంక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్న శంకర్ కు సహస్ర చిమ్నీ శేఖర పురస్కారం ప్రధానం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 18(ప్రజాజ్యోతి)
వెయ్యికి పైగా చిమ్నీలు వ్రాసినకవి చెన్న శంకర్ కు సహస్ర చిమ్నీ శేఖర





పురస్కారం ప్రధానం చేసినట్లు శ్రీ హంస వాహిని సాహిత్య కళా పీఠం ప్రధాన కార్యదర్శి పీసర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చిమ్నీలు రూపకర్త జాదవ్ పుండలిక్ రావు పాటిల్ రూపొందించిన చిమ్నీలు ప్రక్రియ ద్వారా విశేషమైన తెలుగు సాహిత్య సేవ చేసినందుకు ఈ పురస్కారం ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన కవి చెన్న శంకర్ కి చిమ్నీలు రూప కర్త జాదవ్ పుండలిక్ రావు పాటిల్ ,న్యాయ నిర్ణేత జాగిరి యాదగిరి, జి.కృష్ణ మోహన్ ,సమీక్షకులు బసవ రాజు, గౌరీ సరిత, మక్కువ అరుణ కుమారి,పసుల శంకర్ అభినందించారు.

## ప్రజల పక్షాన అవినీతిపై పోరాటం చేస్తున్న విలేకరిని బెదిరించిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### విలేకరి లక్ష్మీనారాయణకు ఎటువంటి ప్రాణహాని జరిగితే బెదిరించిన వ్యక్తి బాధ్యత వహించాలి.

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 18
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం నవ తెలంగాణ దినపత్రిక పత్రికేయుడైన లక్ష్మీనారాయనను బెదిరించిన వ్యక్తి పై కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి మరియు విలేఖరి అని నిర్మల్ జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్ డిమాండ్ చేశారు మరియు విలేఖరి లక్ష్మీనారాయణకు ఎటువంటి ప్రాణహాని జరిగినచో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి షేక్ అహ్మద్ మాజీ కోఆప్షన్ సభ్యుడు పూర్తి బాధ్యత వహించాలి. అని అన్నారు. ప్రజల పక్షాన అవినీతిపై తన చేతి కలంతో పోరాటం చేస్తున్న పత్రికేయులనే బెదిరింపులకు గురిచేయడం చాలా దారుణం అని ఆయన



అన్నారు లక్ష్మీ నారాయణ నిజాయితీగా వార్తలు వ్రాస్తుంటే అవి చూసి తట్టుకోలేక ఇటువంటి బెదిరింపులు చెయ్యడం సరైన పద్ధతి కాదని అన్నారు.
సారంగాపూర్ మండల విలేఖరిని చంపేస్తా నని బెదిరింపులకు గురిచేసిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి పోలీస్ అధికారులు తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో విలేఖరికి ఎటువంటి ప్రాణహాని జరిగినచో సంబంధిత వ్యక్తి మరియు అధికారులు బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు

## కుల దురాహంకారంతో కంది శ్రీనివాస్ రెడ్డి బిసిల పై వికృత చేష్టలు

### తీవ్రంగా ఖండిస్తున్నాం: ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి)
బీసీ నేతలపై కంది శ్రీనివాసరెడ్డి కులదూరాహం కారంతో వికృతి చేస్తున్నారని, బిసి ల పట్ల హేల న గా మాట్లాడుతున్నారని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నా మని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు ఆరేల్లిమల్లేష్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేం ద్రం లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో అయన మాట్లాడుతూ అదిలాబాద్ నియోజకవర్గ పరిధిలో అత్యం త జనాభా కలిగినటువంటి బీసీ నేతలైన ప్రస్తుత శాసనసభ సభ్యులు పాయల్ శంకర్, తో పాటు మాజీ మంత్రి జోగు రా మన్న, కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐ సీసీ సభ్యురాలు గండ్ర సుజాత, డిసిసి మాజీ అధ్యక్షులు సాజీద్ ఖాన్ ల పై కంది శ్రీనివాస్ రెడ్డి పురుష పదజాలంతో అసభ్యం గా మాట్లాడుతూ అవమానిస్తూ నిరాదరణ అసత్య ఆరోపణలు చేస్తూ అహంకారంతో వ్యవహ రిస్తున్న తీరును ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నా రు. ఈ సందర్భంగా కంది శ్రీని వాసరెడ్డిని హెచ్చరించారు.గత శాసనసభ తో పాటు నేటి పార్ల మెంట్ జరిగిన ఎన్నికల వరకు నియోజవర్గ పరిధిలో బలమైన సామాజిక వర్గం మున్నూరు కా పు సామాజిక వర్గానికి చెందిన గండ్రత్ సుజాతని మహిళ అని చూడకుండా సూర్పనక్క మాది రిగా ముక్కు కోస్తా అని అవ మానించారని, జోగు రామన్న బొందపై గడ్డి కూడా మొలవకుం డా చేస్తా అని మాట్లాడుతూ ప్రస్తుత శాసనసభ సభ్యులు పాయల్ శంకర్ ని కూడా అవ మానించే విధంగా మాట్లాడు తున్న కంది శ్రీనివాసరెడ్డి కుల తత్వ వాదిగా,అహంకారిగా బీసీ వర్గానికి చెందిన నేతలపై అసత్య నిరూపణ లేని ఆరోప ణలతో విషం చిమ్ముతూ వ్యక్తి గత దూషణలకు పాల్పడుతూ




కొంతమంది తన భజన పరుల తో చేస్తున్న పిచ్చి చేష్టలను జిల్లా ప్రజలందరూ గమనిస్తు న్నారని అన్నారు. రాజకీయా ల్లోకి వచ్చి మూడు మాసాలు గడవని నీ రాజకీయ చరిత్ర నీది అయితే గత 30 ఏళ్లు ప్ర జలతో ఉంటూ ప్రజల కష్ట సు ఖాల్లో బాధలు పంచుకొని అం డగా నిలుస్తున్న వారిని చూసి వీలైతే బుద్ధి తెచ్చుకో, సిగ్గు తెచ్చుకో, నీకు దమ్ముంటే ప్రజల కు మేలు కోరే సేవలు చేయు, అంతేకానీ అణగారిన వర్గాల మీద నీ యొక్క ఆధిపత్య భావ జాలాన్ని నూరితే సహించేది లేదని హెచ్చరించారు. ఇదే అ దిలాబాద్ నియోజకవర్గ పరిధి లో మీరు ఎమ్మెల్యే కాదు కదా వార్డు మెంబర్ కూడా గెలువ కుండా చిత్తుచిత్తుగా ఓడించే సత్తా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు ఉన్నదని హె చ్చరించారు. ఏది ఏమైనా అణ గారిన బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీ ఎస్ అండగా నిలబడుతుంద ని, ఎంతటి పోరాటనికైనా తె గించి కొట్లాడుతుందని, ఈ సం దర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డిని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరేల్లి మల్లేష్ మాదిగ తో ఫాటు టౌన్ నాయ కులు మనోజ్ మాదిగ, నవీన్ మాదిగ, సురేందర్ మాదిగ, త దితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 18: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం గద్వాల్ నుండి కర్నూల్ కి వెళుతున్న గద్వాల డిపో బస్సు లో చాలా మంది ప్రయాణికులు గద్వాల నుండి కర్నూలు పట్టణానికి వెళుతూ ఉంటారు.అయితే మధ్య మధ్యలో వారి యొక్క గ్రామాలకు వెళ్ళడానికి కొన్ని స్టాపులు ఏర్పాటు చేయడం జరిగింది.ఆ స్టాపుల దగ్గర కూడా బస్సు డ్రైవర్లు ఆపడం లేదు.శనివారం మధ్యాహ్నం 12:30 గంటల




సమయంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి డ్యూటీ చేయడానికి ఒక ఆమె ఉండవెల్లి స్టాప్ దగ్గర ఆపమని అడిగింది.అయితే కండక్టర్ కూడా దానికి సహకరించడం జరిగింది.కానీ డ్రైవర్ మాత్రం నిర్లక్ష్యంతో ఆపను అని ఆపకుండగా వెళ్లిపోవడం జరిగింది.ప్రయాణికులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టింది.కానీ డ్రైవర్లు ఏమైనా ఫ్రీగా డ్యూటీ చేస్తున్నారా? వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నారు కదా మరి ప్రయాణికులకు ఎందుకు సహకరించడం లేదు.అని ప్రశ్నిస్తున్నారు.ఈ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.మా యొక్క గ్రామాలకు,డ్యూటీలకు వెళ్లడానికి దూరం నుండి వస్తూ ఉంటాం మేము ఎక్కడపడితే అక్కడ ఆపడం లేదు కదా కనీసం స్టాప్ ఎక్కడ అయితే పెట్టారో అక్కడే అపమని అడిగినా ఆపకుండగా డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులు ఎంత ఇబ్బందులు పడుతున్నారు. అలంపూర్ చౌరస్తాలో దిగి మళ్ళీ అక్కడ నుండి వెనక్కి రావడం జరుగుతుంది.డ్రైవర్ల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తేస్తున్నారు.దీని విషయంలో బస్ డిపో మేనేజర్ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 18 : ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఓ పూరి గుడిసే దగ్ధమైంది.జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం



ఆరగిద్ద గ్రామానికి చెందిన మారెప్ప పెంచికలపాడు గ్రామ స్టేజ్ వద్ద పూరి గుడిసె నిర్మించుకొని చేపల ఫ్రై చేసి వినియోగదారులకు విక్రయించేవాడు.శనివారం వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. మంటలు వ్యాపించి పూరి గుడిసె అగ్నికి పూర్తిగా అహుతైంది.ఈ ఘటనలో వంటసామాగ్రి, ఫ్రిజ్, ఇతర వస్తువులు కాలిపోయాయి. సుమారు రూ.1.50లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## ఎంసెట్ ఫలితాల్లోనూ రిషి ప్రభంజనం

### టాప్ ర్యాంకుల్లో రిషి విద్యార్థులు

మహబూబ్ నగర్ మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణా ఉన్నత విద్యామండలి శనివారం విడుదల చేసిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫలితాల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రిషి మెడికల్,




ఐ.ఐ.టి అకాడమీ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా ప్రతిష్టను నిలబెట్టారని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్, గౌరవసలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి తెలిపారు.

కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా వెనకబడిన పాలమూరు జిల్లాలో ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థగా రిషి విద్యాసంస్థలు గుర్తింపు తెచ్చుకోవడం తమకు ఎంతో గర్వంగా ఉందని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఎంసెట్ అగ్రికల్చర్ ఫార్మసి విభాగంలో కళాశాలకు చెందిన కె. అనన్య 502, దానియా నాజీష్ 510, శ్రీజ చిన్ని 1031, ఎమ్. సాయికీర్తన 1069, కె. శ్రీజ 1100, టి. గణేష్ 1118, పి. యశస్వి 1142, ఆర్.పి.అమూల్య 1317, జి. వినూత్న 1373, ఎస్. పరిపూర్ణ 1457, కె. అర్నవ్ వసిష్ట 1507, ఎమ్. శ్రావణ్ సందేశ్ 1519, పూర్ణా దావే1653, ఎ. తేజశ్విని 1789, జి. సుమేధాచంద్రా 2115, ర్యాంకులు సాధించడంతో పాటు మరో 380 మంది విద్యార్థులు అర్హత సాధించారని కరస్పాండెంట్ చంద్రకళావెంకట్, గౌరవ సలహాదారు వెంకటయ్య తెలిపారు. ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగంలో ఎ. సాకేత్సింగ్ 1559, పి. సిద్దార్థ 3259, ఎ. దివ్య యశోధ 5191, ఎ. సతీష్ 6098, జి. చందన 6142, జి. ప్రసన్నలక్ష్మీ 7564, జి. మోహన్ 9443, మానస 9700, త్రిశాల్ 9732, కె.సరస్వతి 12190, కె. శ్రీ వైష్ణవి 13439, ఫైకాఅఫ్రీన్ 13508, కె. శ్రీకర్ 15960 ర్యాంకులు సాధించడంతో పాటు మరో 215 మంది విద్యార్థులు అర్హత సాధించారని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక సంస్థ రిషి విద్యాసంస్థలదేనని ఇక ముందు కూడా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే బాధ్యతను రిషి యాజమాన్యం తీసుకుంటుందని కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్ గౌరవసలహాదారు వెంకటయ్య తెలిపారు.

# అంతర్జాతీయ గుర్తింపు పొందిన వాగ్దేవి జూనియర్ కళాశాల

మహబూబ్ నగర్ మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్ (ఐ ఎస్ ఓ) సంస్థ ద్వారా ఐ.ఎస్.ఓ 21001:2018 అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు ఉన్న జూనియర్ కళాశాల గా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాల గా వాగ్దేవి జూనియర్ కళాశాల గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా ఐఎస్ఓ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య సర్టిఫికెట్ ను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డికి అందించారు ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణను విద్యా విలువలను మానవీయ విలువలను పెంపొందిస్తూ సామాజిక స్ఫూర్తిని కలుగజేస్తూ సాధారణ విద్యార్థులు సైతం విజయం సాధించి తమ భవిష్యత్తును బంగారమయంగా మార్చుకోవడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాట వేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న యాజమాన్యం మరియు అధ్యాపక బృందం గల కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అని ఐఎస్ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి ప్రైవేట్ జూనియర్ కళాశాల వాగ్దేవి జూనియర్ కళాశాల అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్



సుమన్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు రావడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో పనిని కూడా విశ్రాంతిగా భావించి విద్యార్థుల ఉన్నతికై కష్టపడి జిల్లా ఖ్యాతిని ప్రపంచ నలుములలో చాటాలని సూచించారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన విద్యావేత్త హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ విద్యార్థులు పట్టుదలతో చదివే విధంగా తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా నవ సమాజ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించే మహోన్నతమైన వ్యక్తులుగా ఎదగాలని ఈ గుర్తింపును ఆదర్శంగా తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా ఖ్యాతిని దేశ నలుములలో చాటాలని అధ్యాపకులు వృత్తినే దైవంగా భావిస్తూ విద్యార్థులకు ఉన్నతమైన బోధన చేయాలని సూచించారు. కరెస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మా వాగ్దేవి జూనియర్ కళాశాలకు ఈ గుర్తింపు రావడం చాలా ఆనందంగా ఉందని ఎంతో గర్వపడుతున్నామని దీనినే ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజులలో విద్యార్థులు ఉన్నతికై విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై ఆహోర్నిశలు శ్రమిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల కలలను నిజం చేస్తామని ఈ గుర్తింపు కళాశాలలో పనిచేసే అధ్యాపకుల మరియు అధ్యాపకేతర బృందం కృషి వలన రావడం జరిగిందని ఈ సందర్భంగా వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి, సాదిక్, కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, నాగేందర్, రాఘవేంద్రరావు, మెఘ్య నాయక్, నరేష్, రఘువరన్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయకేతనం

మహబూబ్ నగర్ మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన ఎంసెట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని



వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. వీరిని కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అఖిల అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రస్థాయి 2039 వ ర్యాంక్ అన్విత ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయి 2243 వ ర్యాంక్, నవ్య శ్రీ రాష్ట్రస్థాయి 2528 వ ర్యాంక్, వంశీకృష్ణ రాష్ట్రస్థాయి 2541 వ ర్యాంక్, వై స్వాతి రాష్ట్ర స్థాయి 3478 వ ర్యాంక్, కీర్తన రాష్ట్రస్థాయి 4893 వ ర్యాంక్, శశాంక్ రాష్ట్రస్థాయి 6,197 వ ర్యాంక్, కావ్య రాష్ట్రస్థాయి 6632 వ ర్యాంక్, సాయి దీపిక రాష్ట్రస్థాయి 8152 వ ర్యాంక్, సభ ఫాతిమా రాష్ట్రస్థాయి 8438 వ ర్యాంక్, భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి 8760 వ ర్యాంక్, వైష్ణవి రాష్ట్రస్థాయి 9661 వ ర్యాంక్ సాధించారు. వీరితోపాటు 15 వేల ర్యాంకులోపు 22 మంది విద్యార్థులు 20వేల ర్యాంకులోపు 29 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.సాధించాలనే సంకల్పం విద్యార్థులైతే సాధింప చేసే సమర్థత మాది అంటూ అధ్యాపకులు అందరూ కూడా ఎంతో కష్టపడి నాణ్యమైన విద్యను అందించి ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి, ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, కోట్ల శివకుమార్, నాగేందర్, మే,ఘ్య నాయక్, నరేష్, సతీష్ రెడ్డి మరియు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 18 : జూన్ 9న,నిర్వహించు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ



చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్- 1 పోస్టులకు ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని,జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా,సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు.గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని,వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని,ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9-00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో 10-00 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని,జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని,పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు.అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు.అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,జిల్లాలో 5231 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని,సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు,పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలియజేసినారు.ఎలాంటి అసౌకర్యం జరగకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే18(ప్రజా జ్యోతి): జూన్ 9న జరగబోయే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రాంతీయ సమన్వయ కర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జూన్ 9న ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని సూచించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని, 10 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం




ఆలస్యమైనా అనుమతించరని తెలిపారు.అభ్యర్థులు పెన్ను, హాల్ టికెట్ తప్పు ఎలాంటి ఇతర వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు.అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని, రెండు అంచల్లో తనిఖీలు, గేటు వద్ద, లోపల సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకోనున్నట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు వనపర్తి జిల్లా నుడి పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 18(ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్




ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం. ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చూడాలన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే, 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహసిల్దార్ కిషన్ నాయక్, డి.యం. ఆర్టీసీ తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంసెట్ లో ప్రతిభ చూపిన ప్రతిభ విద్యార్థులు

మహబూబ్ నగర్ మే 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ఎంసెట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ - 2024 ఫలితాలు




ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ - 2024 పరీక్ష ఫలితాలలో ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు సంచలన విజయం సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో ఎ. గణేష్ 970వ ర్యాంకు, బి. అనిరుధ్ గౌడ్ 2296వ ర్యాంకు, బి. శ్రీకాంత్ 2577వ ర్యాంకు, జి. అభిత్ 2781 వర్యాంకు, వి.సాయిఈశ్వర్ 2923వ ర్యాంకు, ఆర్. నవ్యశ్రీ 3416వ ర్యాంకు, వి. చరణ్ లాల్ 5024వ ర్యాంకు, టి.నాగసాయిచేతన్ 5195వ ర్యాంకు, యం. నమిత 5425వ ర్యాంకు, బి. తరుణ్ 5678వ ర్యాంకు, ఎ. మహేందర్ 5890వ ర్యాంకులను సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో జె. వెంకటేష్ 1585వ ర్యాంకు, జి. మౌనశ్రీ 2053వ ర్యాంకు, ఆర్. చంద్రిక 2635వ ర్యాంకు, యం. సుప్రియ 3052వ ర్యాంకు, యం. రక్షిత 3388వ ర్యాంకు, జి. ప్రణీత 3555వ ర్యాంకు, సఫూరతంకిన్ 3758వ ర్యాంకు, జి.సంధ్యారాణి 4665వ ర్యాంకు, వి.మౌనిక 4760వ ర్యాంకు, వి.ప్రణస్సిక 5198వ ర్యాంకు, యం. అక్షయ 5231వ ర్యాంకు, యం.డి. మతీన్ మొయినోద్దీన్ 5277వ ర్యాంకు, షాగుప్తనాజ్ 5458వ ర్యాంకు, పి. సానియ 5640వ ర్యాంకులను సాధించారు. అగ్రికల్చర్, ఇంజనీరింగ్ లో 10 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థుల సంఖ్య 78. విశిష్ట బోధనతో ఉత్తమ ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థి బృందాన్ని మరియు సహకరించిన తల్లిదండ్రులను ప్రతిభ కళాశాల గౌరవ సలహాదారులు కె. మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి, కె.జనార్ధన్ రెడ్డి, జి. వెంకటేశ్వర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్స్, అధ్యాపకబృందం అభినందించారు.

## స్వయంభూ ఆదిశిలా క్షేత్రంలో భక్తుల పూజలు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 18 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.ఉ



దయం ఆలయంలో అర్చకులు,వాల్మీకి పూజారులు అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు మల్దకల్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ పూజయ్య దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, దీరేంద్ర దాస్,అర్చకులు రమేష్ ఆచారి,రవి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,రామలింగం, వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

* లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
* ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత



సంగెం, మే 18,(ప్రజా జ్యోతి): రాజి మార్గమే రాజా మార్గమని వరంగల్ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత అన్నారు. శనివారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత మాట్లాడు తూ జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తేదీ 8. జూన్ 2024 న జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరిష్కరించ తగిన కేసులను ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉంచకుండా ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకొస్తే లోక్ అదాలత్ ద్వారా కేసులు వెంటనే పరిష్కారం అవుతుందని తెలిపారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకొని జాతీయ లోక్ అదాలత్ లో రాజి పడదగు క్రిమినల్, సివిల్ కేసులు, బూ తగాదాల కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్ చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ పండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్తు చోరీ, కన్స్ మర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులు, ఫ్రీ లిటిగేషన్ కేసులు, ఫ్రీ లిటిగేషన్ కేసులు ఇతర కే సులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజి పడదు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. జాతీయా లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకుగాను పోలీస్ అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ ఎక్సైజ్ శాఖ, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, బ్యాంక్ చిట్ ఫండ్ మేనేజర్లతో వేరువేరు సమావేశాలు నిర్వహించి అదిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం 829 రాజీ పడదు పెండింగ్ కేసులలోని కక్షి దారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటిలో క్రిమినల్ కేసులు 719, ఎన్ ఐ యాక్ట్ 14, ఎం ఏ.సి. టి 47,అదర్ సివిల్ 49, ఫ్రీ లిటిగేషన్ ఎలక్ట్రిసిటీ కేసులు 800, బ్యాంకు కేసులు 150, బి.ఎస్.ఎన్.ఎల్ కేసులు 301 అని తెలిపారు. రక్షిదారులు తమ వీరును బట్టి తమ కేసులను తేదీ 14. మే. 2024 నుండి 7.జూన్ 2024 సాయంత్రం ఐదు గంటల లోపు ఏ రోజైనా ఫ్రీ లోక్ అదలత్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్ల ఎటువంటి సలహాల కైననూ, సందేహాల కైననూ ఏదేని న్యాయ సహాయం కొరకు న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

*జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి
*పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్



రఘునాథపల్లి, మే 18(ప్రజాజ్యోతి):గత ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు తెచ్చి నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతికగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎ మ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పోరెడ్డి ల క్ష్మి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టా బాధ్రుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికు లుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టబద్రుల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుగా పని చేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం పై అనేక పోరాటాలు చేశారని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టబద్దుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరిస్తారని అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలి

* కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



వర్ధన్నపేట, మే 18 (ప్రజా జ్యోతి ) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ... మే 27 న జరిగే వరంగల్, ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట మండల పరిధిలో 1777 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని ప్రతి ఓటరును కలిసి మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని కోరాలని సూచించారు.ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ గుండెబోయిన స్వామి,కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్,ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ ఆఫ్సర్,కౌన్సి లర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, చిదురాల కుమారస్వా మి,షబ్బీర్, అన్వర్,మోటపోతుల శ్రీనివాస్,బంగారు సదానందం, బ చ్చు గంగాధర్ రావు, చందు మల్లయ్య,పాక సుజాత,లింగం రజిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ల వద్ద నిరంతర గట్టి నిఘా

* రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



వర్ధన్నపేట/ వరంగల్, మే 18 (ప్రజా జ్యోతి ): ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కోసం నిరంతర గట్టి నిఘా ఏర్పాటు చేశామని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా శనివారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని లోక్ సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పోలీస్ ఎస్ ఐ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిడిగొండలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

* హాజరుకానున్న చిన్న జీయర్ స్వామి

రఘునాథపల్లి, మే 18( ప్రజాజ్యోతి)రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో శనివారం అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి చిన్న జీయర్ స్వామి హాజరుకానున్నట్లు స్థానిక దేవాలయ కమిటీ నిర్వాహకులు గంగిడి నరసింహారెడ్డి తదితరులు తెలిపా రు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ క్రతుల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిడిగొండ గ్రామ ప్రజల ఆరాధ్య దైవంగా పూజించే లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం లో ఈ ఉత్సవాలు నిర్వహించడం పట్ల స్థానికులు సంతోషం వ్య క్తం చేశారు. కల్యాణోత్సవంలో పాల్గొనవలసిన వారు రూ.516 చెల్లించి పూజా కార్యక్రమాలకు రావాలనిఆలయ కమిటీ సూ చించింది. కాగా తొలి రోజున బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- జిల్లా నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ శివారపు శ్రీధర్



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక బీ

కేసముద్రం, మే 18(ప్రజా జ్యోతి): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ని డిమాండ్ చేశారు. గురువారం కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న, వరి పంటలు నీట మునిగి రైతులకు నష్టాన్ని కలుగజేశాయని, వర్షం వల్ల తడిసిన ధాన్యానికి అధికంగా తేమ ఉండటం వల్ల ఐకెపి సెంటర్లలో పంటను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టకుండా పూర్తిగా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆరుకాలం కష్టపడిన రైతుకు అకాల వర్షాల వల్ల తీవ్రమైన నష్టం కలుగుతుందని, పండించిన పంటను ఆరబెట్టుకోవడానికి గాని, ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవడానికి గిడ్డంగుల సౌకర్యం లేదని, తడిసిన ధాన్యాన్ని అరబెట్టుకోవడానికి తక్షణమే ప్రభుత్వం గిడ్డంగులను నిర్మించాలని డిమాండ్ చేశారు. మా సౌకర్యాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చేందుకు చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయానికి సబ్సిడీ కింద విత్తనాలు, ఎరువులు సప్లై చేయడం వల్ల రైతుకు పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, దీనివల్ల వ్యవసాయం వృద్ధి చెందుతుందని, రైతులు అప్పుల బారినపడకుండా ఉంటుందని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ, వాటిని తక్షణమే అమలు చేసి రైతంగానే ఆదుకో వాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతంగానే అదుకోవాలని అన్నారు. తేమ సాకు చూపెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే రైతులందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనుల్లో జాడలేని సౌకర్యాలు



కేసముద్రం, మే 18(ప్రజా జ్యోతి):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కనీస సౌకర్యాల జాడేలేదని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమీనాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదరికాన్ని నిర్మూలించేందుకు, వలసల నివారణకై 2005 నాటి యుపిఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వంద రోజుల పని కల్పించబడుతుందన్నారు. దీంతో పాటు ఉపాధి హామీ కూలీలకు దాహం వేసినప్పుడు త్రాగేందుకు నీళ్ల సౌకర్యం, ఉపాధి హామీ కూలి పని చేసిన క్రమంలో అలసిపోయినప్పుడు సేద తీరేందుకు నీడ కోసం టెంటు ఏర్పాటు చేయాలని, అనుకోని పరిస్థితులలో ఉపాధి కూలికి ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే ప్రథమ చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందుబాటులో ఉంచాలని చట్టంలో పేర్కొన్నప్పటికీ, అధికారులు సౌకర్యాలు కల్పించకుండా ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు. ఉపాధి కూలీలు పని చేసి నెలలు గడిచిన సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేసిన పనికి బిల్లు చెల్లించుటలో జాప్యం చేయడం ఎందుకని అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు 600 రూపాయల కూలి చెల్లించాలని, ప్రభుత్వమే పని ముట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉపాధి హామీ అధికారులు తక్షణమే స్పందించి పని ప్రదేశంలో ఉపాధి హామీ చట్టప్రకారం కనీస సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారుల నుండి రైతులను రక్షించండి




కొత్తగూడ మే18 (ప్రజాజ్యోతి) రానున్న వర్షాకాలం సీజన్ లో రైతాంగానికి అవసరమగు పంట పెట్టుబడి బ్యాంకులు సకాలంలో ఇవ్వని కారణంగా ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి తెస్తున్నారని అఖిలభారత,ప్రగతిశీల రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా బంధ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి లు అన్నారు.సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు కొత్తగూడ మండల ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో వడ్డీ వ్యాపారులు రైతాంగకు అవసరాలను దృష్టిలో పెట్టుకొని అధిక వడ్డీలకు అప్పులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టి నియంత్రించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టీ రైతులకు ఉచితంగా, ఇతర రైతందానికి 50 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలని,కల్తీ విత్తనాలు ఎరువులు పురుగు మందులను అరికట్టాలని వాటిని సరఫరా చేసిన డీలర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ సూచన ప్రకారం రైతు పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి అమలు చేయాలని రైతు పంటల ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని ప్రభాకర్ రవిలు డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని లేదంటే ఆందోళన తప్పదని వారు అన్నారు.స్పందించిన ఎమ్మార్వో ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో,సంఘం నాయకులు గొంది సమ్మయ్య కంగాల పాపయ్య,ముద్దరబోయిన కొమ్మాలు, ఈసం వెంకన్న,రాజుతోపాటు ఐఎఫ్టియు నాయకులు వీరెల్లి మల్లేష్, పిడిఎస్యు నాయకులు అల్వాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహోత్సవం



వర్ధన్నపేట, మే 18 (ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద లో ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు ఇల్లందలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ఘనంగా ఆరాధన మహోత్సవం నిర్వహించారు. ఆలయ పూజారి రాగి విశ్వరూప చారి వేద మంత్రములతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సాయంత్రం 6గ.నుండీ రాత్రి 9గ. వరకు పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. మహిళలు గ్రామస్తులు భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో నీరాజనాలు పలికి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పినవన్నీ కలియు గంలో అక్షరాల జరుగుతున్నవని స్మరిస్తూ స్వామివారికి ప్రత్యేకంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు మంచోజు సత్య నారాయణ, ఇల్లంద గ్రామ అధ్యక్షులు శంకపల్లి కనకాచారి, పూజారి రాగి విశ్వరూప చారి, స్వామివారి ఉత్సవ విగ్రదాత పొడిశెట్టి రాజేష్, గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు రామగిరి పూర్ణ చారి శ్రీపాద దేవేంద్ర చారి శంకల్లి యాదగిరి, శ్రీనివాస్, శంకపేల్లి, రాజన్న, శ్రీనివాస్, శ్రీపాద సంతోష్, నాగరాజు, మంచోజు రామ్మోహన చారి, తాడూరి రాజు, శంకపల్లి రాజన్న, రాజేష్, ఉపేంద్ర చారి, ఏకాంబరం ,శివ కృష్ణ, రామగిరి ఉపేంద్రం, శ్రీనివాస్, పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# పంబారట్టు స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన

కేసముద్రం, మే 18(ప్రజా జ్యోతి): కేసముద్రం మండలంలోని విలేజి కేసముద్రం గ్రామంలో కేరళ రాష్ట్రం శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబ నదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో ప్రతి ఏటా నిర్వహించే అయ్యప్ప స్వామి పంబారట్టు (జల క్రీడ) ఉత్సాహాలు నిర్వహించడానికి కేసముద్రం విలేజి గ్రామం పెద్ద చెరువులో మిల్లర్ల సహకారంతో నిర్మిస్తున్న స్టేజి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి, వాస్తు జ్యోతిష్య పురోహితులు బొమ్మనపల్లి రఘునాథ చార్యులు, దేవాలయ భాద్యులు ఓలం చంద్రశేఖర్ ,పోలేపల్లి యాకుబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, గాంతి వెంకట్ రెడ్డి ,తరాల సంపత్ , కొత్తపల్లి శేఖర్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, కీర్తి సుధాకర్, మాజీ సర్పంచ్ ఎన్నమాల ప్రభాకర్,పోలేపల్లి తిరుపతిరెడ్డి, జాటోత్ హరినాయక్ , కూరేళ్లి సతీష్,తోట రమేష్, సంకపల్లి జనార్దన్ రెడ్డి, మాసాడి శ్రీను, ఓం సాయి కముటం శ్రీరంగం, పొదిళ్ల నరసింహారెడ్డి ,పోలేపల్లి వెంకట్ రెడ్డి, కీర్తి సురేందర్ ,చిల్లంచర్ల సతీష్ ,చింత నాగేశ్వరరావు, తోట శ్రీను, లక్కాకుల సత్యనారాయణ, మాసాడి శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన పిఆర్టియుటిఎస్



జనగామ మే 18(ప్రజా జ్యోతి): జనగామ:పి ఆర్ టి యు టీయస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతిలో జనగామ జిల్లాలోని అన్ని పాఠశాలలో 10/10 జి పి ఎ వి సాధించిన అందరూ విద్యార్థులను సత్కరించడం జరిగింది, ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల బచ్చన్నపేట పెంబర్తి పాఠశాలలోని 10/10 జి పి ఎ సాధించిన విద్యార్థులు చెరుకు మనివర్ధన్ మరియు ముల్క రాహుల్ లను ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

# ప్రపంచానికి ఆదర్శప్రాయుడు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

* ఎంపీపీ కళావతి

సంగెం, మే 18,(ప్రజా జ్యోతి): ప్రపంచానికి ఆదర్శప్రాయుడు శ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షురాలు కందగట్ల కళావతి నరహరి పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పండితులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులు తమ కుటుంబం పై అలాగే ప్రజలపై ఎల్లవేళలా కలగాలని ఆశీర్వచనం అందజేశారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దూర దృష్టితో కుల మతాలకు అతీతంగా కాలజ్ఞానాన్ని బ్రహ్మంగారు ప్రబోధించారని తెలిపారు. స్వామివారి ఆరాధన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. పూజలో పాల్గొన్న భక్తులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి అభిషేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, కందగట్ల నరహరి, బ్రాహ్మణ అధ్యక్షులు తాటికొండ కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు రాజలింగం, వీరాచారి వినయ్ విజయ్ కుమారస్వామి సదానందం రాజేంద్రప్రసాద్ శ్రీను శ్రీధర్ ఓంకార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ లో ఘరానా మోసం... సిఐ అని ఒకరు ఎస్.ఐ అని ఒకరు చెప్పి నగదు టోకరా

కోదాడ టౌన్ మే 18( ప్రజాజ్యోతి)

కోదాడ మండల పరిధిలోని దొరకుంట శివారులో ఇద్దరు వ్యక్తులు ఓ వ్యక్తిని బెదిరించి డబ్బులు తీసుకున్న సంఘటన శుక్రవారం





చోటుచేసుకుంది. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గంద్రాయి గ్రామానికి సయ్యద్ ఇస్మాయిల్ పని నిమిత్తం కోదాడకు వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా ద్వారకుంట సమీపంలో ఉన్న దర్గా వద్ద నడిగూడెం మండలం రత్నావరం కు చెందిన బెల్లంకొండ వినయ్ కోదాడ పట్టణం సాలార్జంగ్ పేటకు చెందిన ఎస్కే మతీన్ లు బైకును వెంబడించి ఆపి తాము ఆప్కా రి శాఖ పోలీసులమని తనిఖీ చేయాలని బెదిరించారు. గంజాయి తాగినట్లు బాధితుల అభియోగం మోపారు. అతని నుంచి తొలుతా రూ. 1000, తర్వాత రూ2500ఫోన్ పే చేయించుకున్నారు. అది సరిపోదు అంటూ సిఐ ఇంకా సీరియస్ గా ఉన్నారని చెప్పి ఫోన్ లాక్కొని అతను ఫోన్లో ఉన్న నెంబర్ల ద్వారా కుటుంబ సభ్యులు ఫోన్ చేసి మీ వాడిని ఇలా గంజాయి నడిపిస్తున్నాడని అనుమానంతో పట్టుకున్నాము అని వెంటనే మీరు 5000 తీసుకొని రావాలని లేకుంటే కేస్ చేస్తామని బెదిరించారు. వీరి ప్రవర్తన అనుమానం రావడంతో వారు కోదాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఫోన్ పే నెంబర్ల ఆధారంగా అనుమానితులను పట్టుకొన్నారు.

## శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయ భూములు కౌలుకు వేలం

చౌటుప్పల్ మే 18 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం లో గల శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయ భూముల కౌలు



వేలం పాటలను శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా అధ్యక్షతన గ్రామ ప్రజల సమక్షంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా మాట్లాడుతూ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి సంబంధించి సుమారు 19 ఎకరాలకు వేలం పాటలు నిర్వహించగా 10 మంది వేలం పాటల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వేలం పాట ద్వారా శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి రూ. 1.76,000 ఆదాయం నగదు లభించిందన్నారు. వేలం పాటలో పాల్గొని శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మికుని పరామర్శ

కోదాడ టౌన్ మే 18 ( ప్రజాజ్యోతి)

గాయపడిన గీత కార్మికుడికి మంత్రి ఉత్తం సహకారంతో ఎక్స్గ్రేషియా ఇప్పిస్తా, కే ఎల్ ఎన్ ప్రసాద్. మేళ్లచెరువు మండలం, కందిమండ గ్రామానికి చెందిన కేస గాని బ్రహ్మం అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి



కలు గీస్తుండగా ప్రమాదవశాత్తు జార కిందపడి చెయ్యి విరిగి కోదాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడి విషయాన్ని బంధువుల తెలుపగా కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా కె.ఎల్.ఎన్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కి గాయపడిన గీత కార్మికుడికి ఎక్స్గ్రేషియా ఇప్పించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు %అ% మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో కృషిచేసి వెంటనే ఎక్స్గ్రేషియా ఇప్పిస్తానని తెలిపారు ప్రస్తుతానికి వెంటనే మెడికల్ ఖర్చుల కింద 15వేల రూపాయలను కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయిస్తానని తెలిపారు అదేవిధంగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ని కోరారు కేఎల్ఎన్ వెంట స్థానిక గౌడ సంఘ ప్రతినిధి కేస గాని వీరబాబు, బ్రహ్మం కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక కబ్జా

మఠంపల్లి మే 18 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం వర్ధపురం గ్రామంలో ముస్లిం మైనార్టీలకు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 233 మరియు 240 ఈ రెండు సర్వే నెంబరు కలిపి 10 కుంటల స్మశాన వాటిక స్థలం ఉన్నది. ఈ స్మశాన వాటిక స్థలాన్ని స్థానిక గ్రామస్తులు నాగుబండి బిచ్చాలు మరియు కొంతమంది అనుచరులతో కలిసి దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారని గతంలో పలుమార్లు అధికారులకు సమాచారం అందించిన ఫలితం లేదని



శుక్రవారం ఉదయం జెసిబి తోటి స్మశాన వాటిక లో సమాధులను కూడా కూల్చివేశారని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామని అతనిపై అతని అనుచరులపై కేసు నమోదు అయినదని ముస్లిం మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఖాసీం అలీ పాత్రికేయ మిత్రులకు తెలియజేశారు.

## కోదండరామ స్వామి ఆలయంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి పుట్టినరోజు వేడుకలు

కుంకుమార్చనలు, మంగళ నీరాజన మంత్రపుష్పముల ప్రత్యేక పూజలు

మహిళా భక్తులతో ఆలయం కిటకిట

ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం భారీ అన్నదానం

నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో అమ్మవారి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్ మే 18 (ప్రజాజ్యోతి)

కోదాడ పట్టణంలోని కోదండరామ స్వామి ఆలయంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పుట్టినరోజులు



వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చనలు మంగళ నీరాజనం మంత్ర పుష్పాల ప్రత్యేక పూజలు వేద పండితులు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. మహిళలు పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు జ్యోతి వశిష్ట గాయత్రి అనూష విదిజ్ఞ చారు ఆ హాసినీల ఆధ్వర్యంలో



భారీ అన్నదానం నిర్వహించారు. నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పేదల డాక్టర్ గా పేరొందిన ఉపేంద్ర డాక్టర్ మృతి చెందడం చాలా బాధాకరం

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

తుంగతుర్తి మే 18 (ప్రజాజ్యోతి)

పేదల డాక్టర్ గా పేరొందిన డాక్టర్ పోశం ఉపేందర్ మరణం తుంగతుర్తి పరిసర ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు తీరని లోటని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పేదల డాక్టర్ పోశం ఉపేందర్ శుక్రవారం రాత్రి గుండె నొప్పితో మరణించారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మందుల సామెల్, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి పట్టణ కేంద్రంలోని ఆయన నివాసానికి చేరుకొని ఉపేంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత 40 సంవత్సరాలుగా తుంగతుర్తి మండల కేంద్రంలో సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలందించి వైద్య వృత్తిలో మంచి హస్తవాసిగా మన్ననలు పొందిన ఉపేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుమల ప్రగడ



రాహుల్, దొంగరి గోవర్ధన్ , సుంకరి జనార్ధన్, పెండెం రామ్మూర్తి, మడ్డి కృష్ణమూర్తి, నల్లు రామచంద్రారెడ్డి , కేతిరెడ్డి విజయ కుమార్ రెడ్డి, పెద్దబోయిన అజయ్, రాంబాబు యాదవ్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ సంతోష్, జర్నలిస్టులు ఓరుగంటి శ్రీనివాస్, పూస పెల్లి యాదగిరి, కొండగట్టు ఎల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్ధికి ఉచిత యూనిఫామ్

గోపాలపురం కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

53,234 మంది విద్యార్థులకు రెండు జతలు: జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం సూర్యాపేట జమ్మిగడ్డ లో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జూన్ 5వ తేదీ కల్లా ప్రతి విద్యార్థికి ఒక జత అందజేస్తున్నట్లు కలెక్టర్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ 2255 మంది పిల్లలకు యూనిఫార్మ్ కుట్టి అందజేయనున్నట్లు ఏపీ డి రామ్ సురేష్ కలెక్టర్కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు చేసింది అలాగే ఎస్ హెచ్ జి మహిళల ద్వారా నే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సప్లై చేయడం జరుగుతుందని, దీనివల్ల మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా స్వయం శక్తి ద్వారా పిల్లల యొక్క యూనిఫార్మ్ ను కుట్టించడం జరుగుతుందని దీనివల్ల మహిళలు ఉపాధి కొరకు బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన మెటీరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రంలో యూనిఫార్మ్ కుడుతున్న ఫాజియా, అన్నపూర్ణ లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంత ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలు యూనిఫార్మ్



1,06,468 యూనిఫార్మ్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డిఆర్డిఓ సురేష్, డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే మన లక్ష్యం

కార్యాలయాల్లో తప్పక అమలుకు చర్యలు: జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18(ప్రజాజ్యోతి):

ప్లాస్టిక్ రహిత సమాజమే మన ముందున్న లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రారావు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్లు సి. హెచ్. ప్రియాంక, బి. ఎస్. లతలతో కలసి జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పక అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని పశువులు, పక్షులు, వచ్చేతరం ఆరోగ్యం గా ఉండాలంటే ముందుగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లా స్థాయి అమలులో ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సి. హెచ్. ప్రియాంక నోడల్ అధికారిగా అలాగే కలెక్టరేట్ కి నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత వ్యవహరిస్తారని తెలిపారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని కార్యాలయాలు అమలు చేయాలని, రెండవ విడతలో ఆర్. డి. ఓ, ఎంపీడీఓ, తహశీల్దార్ల కార్యాలయాల్లో మూడవ విడతలో పాఠశాలలు, వసతి గృహాలు, హాస్పిటల్స్ లలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా వచ్చే మంగళవారం నుండి కలెక్టరేట్ లో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ సంచులు నిషేదమని లేనియెడల సంబంధిత కార్యాలయానికి జరిమాన ఉంటుందని అలాగే అన్ని కార్యాలయాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అంతకు ముందు ప్లాస్టిక్



వలన జరిగే హాని పై వివరించారు. ఈ కార్యక్రమంలో సి. ఈ. ఓ అప్పారావు, పి. డి. మధుసూదన్ రాజు, ఏ. ఓ సుదర్శన్ రెడ్డి, ఈ డి ఎం గఫ్ఫార్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు అందజేసిన పార్వతిపుత్ర హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

కొడుకు లేని కుటుంబాన్ని పరామర్శించిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు

దేవరకొండ, మే 18(ప్రజా జ్యోతి ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎద్దు కిరణ్ కుటుంబాన్ని మన పార్వతీపుత్ర హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ బృందం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వివరాలుకెళితే నేరడుగొమ్ము గ్రామానికి చెందిన ఎద్దు దశరతం లచ్చమ్మ దంపతుల కుమారుడైన ఎద్దు కిరణ్ (28) అనుమానాస్పదంగా మృతి చెందాడు అతను జోమాటో లో పని చేసుకుంటూ వారి కుటుంబాన్ని పోషించేవాడు అతని మరణం వారి కుటుంబానికి తీరాని లోటు వారికి ఉండానికి కూడా ఇల్లు కూడా లేని దిన పరిస్థితిలో ఉన్నారు అని గ్రామస్తులు మన పార్వతి పుత్ర హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నీ



సంప్రదించడం జరిగింది వెంటనే నేరడుగొమ్ము లో వారి నివాసం ఉంటున్న ఆ కుటుంబాన్ని పరమర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించి మన ఫౌండేషన్ తరుపున వారికి నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్ చారీ, శంకర్ ఆంజి, యుగేందర్, జనార్ధన్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ

కోదాడ టౌన్ మే 18 ( ప్రజా జ్యోతి)

ప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కోదాడలోని రామాలయంలో వేంచేసి ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా అమ్మవారికి చీరే, గాజులు పసుపు, కుంకుమ పూలు, పూలదండలు లతో అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజ అనంతరం భక్తులకు పులిహార, రవ్వ కేసరి అల్పాహారం ఇవ్వడం జరిగింది. ఓరుగంటి





నారాయణ ధనలక్ష్మి సన్స్ జ్యువలరీ వారు అమ్మవారికి చీరే, గాజులు, పసుపు, కుంకుమ, పూలు, పూలదండలు దాతగా బహుకరించారు. ఓరుగంటి వెంకట బ్రహ్మం అనురాధ ,ఓరుగంటి రాము మాధవి ,ఓరుగంటి నవీన్ కుమార్, పిల్లలుదివ్య, నిఖిల్ ,నందు ,రీనా ,ధరణి సహస్ర వీరు వీరు సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. మాకు సహాయ సహకారాలు అందించిన దాతలను, భక్తులను వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవతలందరూ చల్లగా చూడాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ విజయం కోదాడప్రెసిడెంట్ గుండా ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ యాదా కిరణ్, గౌరవ సలహాదారు ఓరుగంటి నవీన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ జువాజీ చిన్న దుర్గాప్రసాద్, ఐఇసి ఆఫీసర్ వంగవీటి గురుమూర్తి, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య, ఐపిసి చల్లా విజయ శేఖర్, ఐపిసి గరినే శ్రీనివాసరావు, డి ఐ జగిని ప్రసాద్, డిఐ లోకేష్ ,గుండా సోమేశ్వరరావు, గుండా వెంకన్న, మధు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొట్టిపర్తి వాసవి మాత ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

తుంగతుర్తి,మే 18 (ప్రజా జ్యోతి)

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలోని ఆలయంలో



ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ... అమ్మవారిని పూజించిన వారికి సకల ఐశ్వర్య సుఖాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు శంకరయ్య, గుమ్మడవెల్లి సోమన్న,గుండా రమేష్, మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక లో ఇన్ డిలేబుల్ ఇంక్ మార్పు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మే 18(ప్రజాజ్యోతి):

రాష్ట్రంలో ఈ నెల 13 న లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం వలన ఓటరుకి ఎడమ చేతి చూపుడు వేలు పై ఇదివరకే ఇన్ డిలేబుల్ ఇంక్ పెట్టడం జరిగిందని, మరల ఈ నెల 27 న జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్నందున ఆ ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులు పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేసి ఉన్నట్లయితే అట్టివారికి చూపుడు వేలు బదులుగా మధ్య వేలుకి ఇండెలిబుల్ ఇంకు సిరా గుర్తు పెట్టాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి 49కే ప్రకారం వేలు నియమం మిస్ అయినట్లయితే 1961 వర్తింపజేయడం జరుగుతుందని. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. ప్రొసీడింగ్ అధికారి లేదా పోలింగ్ అధికారి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అప్పుడు ఓటరు యొక్క ఎడమ చూపుడు వేలుని పరిశీలించి ఇంకును పెట్టాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## క్రీడలతోనే మానసిక ప్రశాంతత బింగి మహేష్ యాదవ్

నార్కట్ పల్లి మే 18( ప్రజా జ్యోతి) క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం తొండలవాయి



గ్రామానికి చెందిన బింగి మహేష్ అన్నారు. శనివారం గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్టు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్నేహ భావం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుశలవ రెడ్డి, బెల్లి స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలసిన రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు పేద రెడ్డి సామాజిక వర్గం కోసం రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడం జరిగింది. కార్పొరేషన్ యొక్క విధివిధానాలు, పాలకవర్గం మరియు అధికారికంగా జీవో విడుదల చేయాలని ఈరోజు జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని ప్రభుత్వ సలహాదారులు పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారికి కలసి విజ్ఞప్తి చేసినట్టు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ క్యాతం శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు

## ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: సిపిఎం డిమాండ్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** కురిసిన కాల వర్షాలకు వరి పంట ధాన్యం తడిసిపోయి మొలకలు ఎత్తటంతో రైతంగం తీవ్ర నష్టపోతున్నారు అని వారిని ఆదుకోవటానికి వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. ఈరోజు జరిగిన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చింది నష్టపోవటంతో రైతంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఆయన అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను నష్టాన్ని అంచనా వేయటానికి ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులను పంపే సర్వే చేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం తార్చారం చేస్తే రైతంగం తీవ్ర నష్టపోతారని ఆయన అన్నారు . ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు మరియు నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఫైనల్‌లో గెలుపొందిన

## అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి నికత్ జరిన్





**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మే 18:** మధ్యాహ్నం ఎలార్ద లో జరుగుతున్నా మహిళల అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్లో నికత్ జారిన ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్లో కజకిస్తాన్ కు చెందిన జహరియా ఒరేక్బాయాయా పై 5-0 స్కోర్ తో సునాయాసంగా విజయం సాధించి ఛాంపియన్గా నిలిచింది. జిల్లాకు చెందిన క్రీడాకారిని గోల్డ్ మెడలో సాధించడం పట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా ఒలంపిక్ సంఘ చైర్మన్ అంద్యాల లింగన్న,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్తవత్సలం, ప్రవీణ్ రెడ్డి, బాజిరెడ్డి జగన్, గాధర్ సంజీవరెడ్డి, కోశాధికారి భూమా రెడ్డి, సంయుక్త కార్యదరషులు రాజా గౌడ్ ఓమర్, విజయ కాంత్రావు, పలు క్రీడా సంఘాల బాధ్యులు మరియు క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు



**రెంజల్ ప్రజా జ్యోతి మే 18 :** రేంజర్ మండలంలోని 17 పాఠశాలకు ఆదర్శ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కూనేపల్లి, దండిగుట్ట, వీరన్న గుట్ట, రెంజల్, కళ్యాపూర్, తో పాటు ఇతర గ్రామాలలోని పాఠశాలను డిపిపిఆర్ రాజయ్య తో కలిసి పాఠశాలను సందర్శించినట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలోని 17 పాఠశాలకు 74 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి అన్నారు. పాఠశాలలో ముఖ్యంగా కరెంటు, త్రాగునీటి, మరుగుదొడ్లు, సిమెంట్ వర్క్ ఉంటే వాటిని చేయించాలని పాఠశాలలు ప్రారంభం కావడంతో ముందస్తుగా సదుపాయాలను ఏర్పాటు ఏర్పాటు కొరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఎంపీవో గౌసుద్దీన్, ఏపీఎం చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శిలు రాజేందర్ రావు, శ్రీకాంత్, నవీన్, ఐకెపి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఎంసెట్‌లో 114 ర్యాంకు సాధించిన

## పెర్కిట్ విద్యార్థి దువ్వూరి జ్యోతి సమన్విత్



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మే18:** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామానికి చెందిన దువ్వూరి జ్యోతి సమన్విత్ ఎంసెట్లో 114 ర్యాంకు సాధించాడు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నాడు విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకు సాధించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు దువ్వూరి లక్ష్మి రాజ్యం మహేందర్ లు తెలిపారు. దువ్వూరి జ్యోతి సమన్విత్ ప్రాథమిక విద్యాభ్యాసం పెర్కిట్లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరిగింది. సెకండరీ పాఠశాల విద్యాభ్యాసం కృష్ణాజిల్లా గుడివాడ విశ్వభారతిలో చేశాడు. సమన్విత్ కు పదవ తరగతిలో 583 మార్కులు రాగా, హైదరాబాద్ లోని నారాయణ కళాశాలలో చదివిన ఇంటర్ లో 985 మార్కులు సాధించాడు. జేఈఈ మెన్స్ లో 112వ ర్యాంకు సాధించగా, ఇప్పుడు జరిగిన ఎంసెట్ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా 114 ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థి తండ్రి మహేందర్ ప్రస్తుతం తొర్లికొండ లో ప్రభుత్వ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎంసెట్ లో 114 ర్యాంకు సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 18.** కామారెడ్డి పట్టణంలోని వివిధ ప్రధాన రహదారిలో ఉన్నటువంటి స్వీట్ హౌమ్స్ ను ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత శనివారం నాడు ఆకస్మికంగా తనకి చేశారు. అక్కడ ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిసరాలను, వస్తు సామాగ్రిని, ప్యాక్డ్ మెటీరియల్స్ యొక్క ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి పెనాల్టీలు విధించారు. అక్కడ వివిధ రకాల వస్తువుల శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కు టెస్టింగ్ కొరకు పంపారు. ఈ తనిఖీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ శిరీష మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి ఆలయంలో వైశాఖ మాస పూజలు ప్రారంభం



**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి మాత ఆలయంలో శుక్రవారం నుండి వైశాఖమాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి మాతకు దేవాంగ కులస్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి రోజు రాత్రి 7:30 గంటలకు ఆలయంలో హారతి, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమం ఉంటుందని దేవాంగ కులస్తులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, భక్తులు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



**సిరికొండ, మే 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని తాళ్లరామడుగు రామాలయంలో శనివారం ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్యదైవం వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామాలయం ఆలయ ధర్మకర్త,శాశ్వత చెర్మెన్ బచ్చు పురుషోత్తం గుప్త మాట్లాడుతూ.... వైశు ్యలకు ఆరాధ్యదైవం వాసవిమాత అని,ఆమె ఆర్యవైశ్య లను ఆయురారోగ్యాలతో వర్ధిల్లే విధంగా దీవించాలని వేడుకున్నారు.ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వీరమల్లు విమురళి, సలహాదారులు రాజు సేటు, వి. శ్రీనివాస్, బచ్చు మారుతి, శంకరయ్య, ప్రణీత్,ఎం. శంకర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు



**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో గల శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ వేడుకలను చేపట్టారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అక్బర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తీగుళ్ల గంగామణి వరప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ ఇంచార్జ్ తహసిల్దారుగా శ్రవణ్ కుమార్



**రెంజల్ ప్రజా జ్యోతి మే 18 :** రెంజల్ మండల ఇంచార్జ్ తహసీల్దారుగా శ్రావణ్ కుమార్ బాధ్యతలను శనివారం స్వీకరించారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇన్చార్జిగా బాధ్యతలను స్వీకరించినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించినటువంటి తహసిల్దార్ కొన్ని కారణాలవల్ల సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. బోధన్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించడం జరిగిందని, అక్కడి నుండి బదిలీపై ఇన్చార్జ్ తాసిల్దారుగా కొనసాగడం జరుగుతుందని ఎమ్మార్వో పేర్కొన్నారు.

## రూ.2లక్షల చెక్కు అందజేత



**నాగిరెడ్డిపేట మే 18(ప్రజా జ్యోతి)** మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన మత్తమాల సిద్దిరాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని భార్య నాగమణికి ఏటీఎం ఇన్స రెన్స్ ద్వారా రూ.2లక్షల చెక్కును శనివారం యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సందీప్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు మూడునెలల్లో ఒక్కసారైనా ఏటీఎం కార్డును ఉపయోగించి డబ్బులు డ్రా చేసుకోవాలని దీని ద్వారా ఖాతాదారులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ ద్వారా రూ.2లక్షలు వస్తాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అభిజిత్, నాయకులు హన్మంత్ రెడ్డి, బండ బాబు, విఠలాచారి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 18.** ఈ నెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, జూన్ 3 నుండి 13 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత విభాగాలతో నిర్వహించిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 నుండి జూన్ 3 వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5. 30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఇట్టి సప్లమెంటరీ పరీక్షలకు 10,511 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందులో మొదటి సంవత్సరం జనరల్ , ఒకేషనల్ విద్యార్థులు 6,236 కాగా ద్వితీయ సంవత్సరంలో 4,275 మంది విద్యార్థులున్నారని అన్నారు. ఇందుకోసం జిల్లాలో 29 కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించామన్నారు. మాల్ ప్రాక్టీస్ ను అరికట్టుటకు 2 ఫ్లైయింగ్ స్క్వాడ్, 2 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 869 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ఇందుకోసం కామారెడ్డి, బాన్సువాడ మండల కేంద్రాలలో ఒక్కో కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. రెండు కేంద్రాలకు చీఫ్ సూపెరింటెండెంట్లను, డిపార్మెంటల్ అధికారులను, రూట్ అధికారిని, కస్టోడియన్లను, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతో ఏ.యెన్.ఎం లను అందుబాటులో ఉంచాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలు చేరుకునేలా వివిధ రూట్లలో ఉదయం వేళలో బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సూచించారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు మూసివేయించాలని రెవెన్యూ అధికారులను, ప్రతి కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు చరవాణి లు అనుమతి లేదని, ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష హాలుకు అనుమతించబడదని విద్యార్థులు ఈ విషయాలను గమనించి సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, సభ్యులు శ్రీనాథ్, నాగేశ్వరయ్య, డీఈఓ రాజు, ఇంచార్జి జిల వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్రశేఖర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, విద్యుత్ శాఖ అధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం
- రక్తదాతలు ప్రాణదాతలే ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్





**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి (లింగంపేట్) మే 18.** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పరమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్లారెడ్డి డి ఎస్ పి శ్రీనివాస్ మాట్లాడుతూ గడిచిన 17 సంవత్సరాలుగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ,రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా, రక్తదానం పట్ల అవగాహనను,తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం ఇలాంటి మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. చిన్న గ్రామమైన ఆదర్శంతో ముందుకు వచ్చి 78 యూనిట్ల రక్తాన్ని అందజేయడం గ్రామ యువతకు సామాజిక సేవ పట్ల ఉన్న బాధ్యత కు నిదర్శనం అన్నారు. రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,రాజా గౌడ్ శ్రీకాంత్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.రక్తదాతలకు ప్రశంస పత్రాలను జ్యూస్ బాటిల్లను కీ చైన్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ బాలు,డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్,జమీల్,ఎర్రం చంద్రశేఖర్,కిరణ్,వెంకటరమణ కొడబోయిన శ్రీనివాస్,బద్ద పావరాజ్ రాజరాజేశ్వర యూత్,బద్ధ శ్రీనివాస్ ఈర్ల సాయిలు,సిద్ధి రాములు సంజీవరెడ్డి గ్రామస్తులు యువజన సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## సంఘాల లోకోస్ డాటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి

### -సెర్ప్ డిపిఎం సుధాకర్



**నాగిరెడ్డిపేట మే 18(ప్రజా జ్యోతి)** సంఘాల లోకోస్ డాటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని డిపిఎం సుధాకర్ తెలిపారు. శనివారం మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏ లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల లోకోస్ డాటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేసి ప్రతి నెలా సంఘాల అకౌంటింగ్ సకాలంలో పూర్తి చేయాలని విఓఏలను సూచించారు అదే విధంగా సంస్థాగత నిర్మాణంలో మెళకువల గురించి ఆయన వివరించారు. బ్యాంకు లింకేజి డిపిఎం రవీందర్ రావు మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంకు లింకేజీ లక్ష్యం 40 కోట్లకు ఇవ్వగా, వివోఏ లు అందరూ అర్హత గల సంఘాలను గుర్తించి వారికి జీవనోపాదుల పెంపుదలకు గాను బ్యాంకు లింకేజీ ద్వారా ఋణాలు ఇప్పించి, మెరుగైన జీవన విధానం చేపట్టేలాగా చూడాలని వివోఏ లను ఆదేశించారు. గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ కుట్టడానికి మహిళా సంఘాల సభ్యులకు బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకుగాను మండలంలో ఉన్న అన్ని పాఠశాలల పిల్లలకు 7900 యూనిఫామ్స్ కుట్టడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని జూన్ 12 వ తేది నాటికి ఈ యూనిఫామ్స్ కుట్టించి ఇవ్వాలని మహిళా సంఘాలకు తెలిపారు .ఆక్వాకల్చర్ ను గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారు పిఎమ్ఈజీపి స్కీం ద్వారా 35% సబ్సిడీతో చేప పిల్లలను పెంచి వ్యాపారం చేయుటకు మహిళా సంఘాలలో ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి ఇట్టి జీవనోపాధి కల్పించాలని అదేవిధంగా స్త్రీనిధి రుణాల మొండి బకాయిలను రికవరీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలిపారు. వివోఏ లు ఉదయం నుండి సాయంత్రం వరకు సంఘాల సభ్యులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ప్రయోజనాలు సంఘ సభ్యులకు చేరే విధంగా కృషిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బేస్త శాంత,ఏపిఎం జగదీష్ కుమార్, సీసీలు దత్తు,నారాయణ,రమేష్,సాయిలు,రషీద్,శ్రీనివాస రెడ్డి,సుజాత, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే దేశం సుభిక్షం

- ప్రధానిగా నరేంద్ర మోడీ హ్యాట్రిక్ పక్కా
- మెదక్ అభ్యర్థి భారీ మెజార్టీ తో గెలవడం ఖాయం
- రాబోయే స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు గెలిచి తీరుతాం
- బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ పంజా విజయ్ కుమార్



**మెదక్ ప్రజాజ్యోతి :** దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ, నిజాంపేట్ జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. శనివారం మెదక్ పట్టణంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలా గెలువాలనే దానిపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజార్టీ తో గెలువడం ఖాయమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ లు ఒక్కటై బీజేపీ ని ఓడించేందుకు తెరలేపారని విమర్శించారు. వారి ప్రలోభాలను ఎప్పటికప్పుడు కాషాయ సైనికులు తిప్పికొట్టారన్నారు.400 పై చిలుకు స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని అయన జోస్యం చెప్పారు.పదేండ్ల లో నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని అయన పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మలేరన్నారు. మెజార్టీ ప్రజలు బీజేపీ కు ఓటేశారని, తెలంగాణ లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల కోసం నాయకులను, క్యాడర్ ను సమయాత్తం చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన స్పందన చూశాక స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హమిలు అమలుచేయాలనీ అయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో బీజేపీ జిల్లా కోశాధికారి కల్కి నాగరాజు, బిజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు ఉదయ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకోజీ రాజు,ఆకుల రాము, రామాయంపేట మండల మాజీ అధ్యక్షులు రమేష్, మెదక్ మండల మాజీ అధ్యక్షులు జనార్దన్, పట్టణ మాజీ అధ్యక్షులు లోకేష్, జిల్లా నాయకులు అంకం శ్రీనివాస్, ఉపేందర్, మనోహర్,రాజేందర్, భరత్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రభుత్వమే

* సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ముల్తాని



**జహీరాబాద్, మే 17( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో ఇటీ వల జరిగిన పార్లమెంటు ఎన్నికల ముగియడంతో శుక్రవారం జహీరాబాద్‌లో తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముల్తాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కైవసం చేసు కుంటుందని అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ అత్యధిక మెజారిటీ తో గెలుపొందడం ఖాయమని ఆశభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు, కష్టపడ్డా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు, అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మానేగారి జగన్నాథం, రాజు నాయక్, పోలీస్ పటేల్ సంగన్న, బచ్చగారి అశోక్, మానేగారి శివ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ముదిరాజ్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయం

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన్సింగ్ నాయక్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 18** మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీ లం మధు లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దన్సింగ్ తెలిపారు శనివారం రోజున ధన్సింగ్ మాట్లా డుతూ మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు లక్ష మెజార్టీతో గెలు పొందుతారని ధీమా వ్యక్తం చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తి అమలు చేశారని కాంగ్రెస్ పార్టీ ఆదరించారని బీసీ బిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి నీలం మధు గెలవడం ఖాయమని తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రచారం చేసిన ప్రతి కార్యకర్తకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణంలోనీ వైశ్య భవనంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవి మాత జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు .ఈ ఉత్సవాలలో భాగంగా రామాలయం నుండి వైశ్య భవనం వరకు వాసవి మాత అమ్మవారి పల్లకిలో ఊరేగింపు అనంతరం అమ్మవారికి అభిషేకం, పారాయణం, కుంకుమ పూజలు, ఒడి బియ్యం కార్యక్రమాలు జరిగాయి . పూజ కార్యక్రమం అంతగ్రం మహా అన్న ప్రసాద వితరణ చేపట్టారు..ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్టనాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లల నిబంధన తొలగించాలి



**జగదేవపూర్, మే 18(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు ముగ్గురు పిల్లలుంటే పోటీ చేసే అనర్హత జీవోను వెంటనే తొలగించాలని ఇటిక్యాల దళిత సంఘం నేతలు దాస్, సుధాకర్, కుమార్, లక్ష్మణ్ అన్నారు. శనివారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995లో తీసుకువచ్చిన ఈ జీవోను, నిబంధనను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అర్హత ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముగ్గురు పిల్లలు నిబంధనను వెంటనే తొలగించాలని కోరారు. గ్రామాల్లో ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశం కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్ ద్వారా వినతిపత్రం పంపియనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** భూసారాన్ని పెంచి నేలలో చౌడుతనం తగ్గించి, పంట దిగుబడి అధికంగా ఇవ్వడానికి జీలుగు, జనుము లాంటి పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగపడతాయని కొండపాక మండల ఏవో ప్రియదర్శిని అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద ఉన్న ఆగ్రోస్ కేంద్రంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగ, జనుము విత్తనాలు 60 శాతం సబ్సిడీతో లభిస్తాయని, జీలుగ 30 కేజీల బ్యాగ్ ధర 1130 రూపాయలని, జనుము 40 కేజీల బ్యాగ్ ధర 1430 రూపాయలని, రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి సబ్సిడీ ద్వారా అందజేసే పచ్చిరొట్ట ఎరువులను తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రమ్యశ్రీ, షాప్ లైసెన్స్ యజమాని పల్లవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఉన్నాడా లేడా



* ప్రతి పక్షాలను తిట్టడం కాదు
* పాలన పై దృష్టిపెట్టండి
* ప్రతి గింజను కొనాల్సిందే
* మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్

**మెదక్ ప్రజాజ్యోతి :** ప్రతి పక్షాల ను తిట్టడం మానుకొని పాలనపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హితవు పలికారు. శనివారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బి అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేశారనీ ఆరోపించారు.ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే మోసానికి నిదర్శనం అని విమర్శించారు.అకాల వర్షాలు పడుతున్న రైతులను పట్టించుకునే నాధుడు లేరని వాపోయారు.తడిసిన ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటి వరకుకొనుగోలు కేంద్రాలలో 50% మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారన్నారు.రైతులుమళ్లీ తూకాలు పోసుకుంటు వానాకాలం పంట వేసుకునే సమయం ఆసన్నమైంది కానీ ఇప్పటి వరకు రైతు బంధు దిక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.500 వందల బోనస్ సన్న వడ్లకు మాత్రమే అని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ను ప్రజాక్షేత్రం లోకి ఇడ్చుతమన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మంటలో కలిపారని పేర్కొన్నారు.ఉచిత మహిళా బస్ అని చెప్పి మెదక్ నియోజకవర్గంలో 9 రూట్ల బస్సులు బంద్ చేశారు. 5 వందల కే సిలిండర్ అని చెప్పి బ్యాంకులో నగదు జమ అవుతుంది చెప్తున్నారు.కరెంటు జీరో బిళ్ళని చెప్పి దానిపై క్లారిటీ లేదు.కొనుగోలు కేంద్రాలకు లారీలు రాక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందని ఎక్కడ చూసినా ధాన్యపు కుప్పలు రాశులు కనపడుతున్నాయని ఆవేదన వ్యక్త పరిచారు. పరిపాలన గాలికి వదిలేసింది కాంగ్రెస్ దవాఖానలు కరాబ్ అయ్యాయి.హెల్త్ ములుగుతుంది. ప్రతి డిపార్ట్మెంట్ ను పట్టించుకునేవాడు లేడు. కరెంటు కతం అయింది. సంపాదన పడిపోయిందని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వం చివరి గింజవరకు మొలకెత్తిన ధాన్యాన్ని కొన్నదని గుర్తు చేశారు. తడిసిన ధాన్యాన్ని కొంటామని ఇచ్చే భరోసా ఇచ్చే వారు లేరని దుయ్యాబట్టారు.రైతు పరేషాన్ లో ఉన్నాడు. పిడుగు పడి గొర్లు చనిపోతే వారిని పట్టించుకున్న నాదుడు లేడు,వారికి నష్టపరిహారం ఇస్తామన్న వ్యక్తి లేడు.ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుందన్నారు.అకాల వర్షాలు పడి రైతులు నష్టపోతుంటే ఎమ్మెల్యే పరామర్శించిన దాఖలాలు కనబడతలేవని అన్నారు.రైతుబంధు వేసే సమయం వచ్చింది దానిపై స్పష్టత రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చెప్పింది మంత్రులకు తెలుస్తలేదు మంత్రులు మాట్లాడింది ఎమ్మెల్యేకు తెలుస్తలేదని ఎమ్మెల్యేలు అయితే పత్తాలేరని వ్యంగస్త్రాలు విసిరారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేశారన్నారు.రైతులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ఆ మాటను నిలబెట్టుకునే సరే లేదంటే ప్రజాక్షేత్రంలో వెళ్లి రైతుల పక్షాన నిలబడి తప్పకుండా పోరాటం చేస్తామన్నారు.రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని గాలికి వదిలేసారని తెలిపారు. 24 గంటల కరెంటు నిరంతరం తప్పకుండా ఇవ్వాలన్నారు . వడ్లకు 500 బోనస్.మహిళకు 2500 ఇవ్వకపోతే రోడెక్కుతామన్నారు.15వేల రైతుబంధును ఈ పంటకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు పెట్టుబడికి లేక అప్పులపాలవుతున్నారని .దింతో రైతు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కనిపిస్తుందన్నారు . కచ్చితంగా రైతులకు రైతు భరోసా ఈ వానకాల పంట నుంచి కొనసాగించాలని డిమాండ్ చేశారు.రైతు బీమా ప్రతి రైతుకు చెల్లించాలన్నారు.రెండు రోజులలో ధాన్యాన్ని తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.రైతుకు వారి ఇష్టం వచ్చిన పంట పండించే అధికారం ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మెదక్ ఎమ్మెల్యే కృషి చేయాలని సూచించారు. ప్రతిపక్షాలను తిట్టడం బందు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఎమ్మెల్యే పాటుపడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మెదక్ హవేళిఘనాపూర్ మండలాల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి.కిషోర్, జయరాజ్, నాయకులు సలాం, ప్రభు రెడ్డి,కిషన్ గౌడ్, బట్టి. ఉదయ్, ఇస్మాయిల్,బద్రి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతోత్సవములు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగాకొనసాగుతున్నాయి. జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో అమ్మవారిపతాకావిష్కరణ, పంచామృత అభిషేకం, కుంకుమపూజలు, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైశ్య భవన్ కమిటీ, వాసవిక్లబ్, వనిత క్లబ్, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం సభ్యులు పుల్లూరి శోభారాణి శ్రీనివాస్, గట్టు రవి, కొమరవెల్లి బుచ్చయ్య, కూర శ్రీనివాస్, గంపకృష్ణమూర్తి, అయిత రత్నాకర్, పుల్లూరి శివకుమార్, మర్యాల వీరేశం, పుల్లూరి శ్రీనివాస్, మర్యాల వాణి, పుల్లూరి సుష్మ, హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పురుషోత్తంను పరామర్శించిన ఎమ్మెల్సీ



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండల విలేకరి పురుషోత్తం పటేల్ తండ్రి వెలికట్ట గ్రామ మాజీ వీఆర్వో సావిలి యాదగిరి పటేల్ ఈనెల 12న సిద్దిపేటలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. విషయం తెలుసుకొని శనివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పురుషోత్తం పటేల్ కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబ పెద్ద కోల్పోవడం చాలా బాధాకరంగా ఉంటుందని ఇలాంటి సమయంలోనే బాధను దిగమింగుకొని ముందుకు సాగాలని తెలిపారు. పురుషోత్తంకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, వెలికట్ట గ్రామ తాజా మాజీ సర్పంచ్ అమ్ముల రమేష్, నాయకులు దొమ్మాట చంద్రశేఖర్, పెరుగు స్వామి, అమ్ముల పరశురాములు, పెరుగు కనకయ్య, అమ్ముల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం ఏర్పర్చుకోండి విజయం వరిస్తుంది

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి:** విద్యార్థుల జీవితంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ చాలా కీలకమని ఒక లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగితే విజయం వరిస్తుందని ఉపాధ్యాయులు అయిట రాష్ట్ర అధ్యక్షులు యాఖినోద్దిన్ విద్యార్థులకు సూచించారు. అయిట సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవతరగతి,ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంస పత్రాలతో పాటు క్యాష్ రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే ఆత్మ విష్వసం తో ముందుకు సాగాలన్నారు. ఎవరిపై ఆధారపడకుండా తమకంటూ ఒక లక్ష్యం ఏర్పర్చుకోవలన్నారు. మీకిష్టమైన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చాడువాలన్నారు. ఉపాధ్యాయుల దిశ నిర్దేశంలో ఉజ్వల భవిష్యత్తు లో అడుగు పెట్టాలన్నారు. జీవితంలో ఉన్నత స్థా నంలో ఎదిగి అటు తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు క్యాష్ రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు ఇబ్రహీం, జుబేర్, అయిట సంస్థ మీడియా కోఆర్డినేటర్ నసీరుద్దీన్, అబ్దుల్ ఖుద్దుస్, కమాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శ్రవణ్ అరెస్ట్ శోచనీయం: కిరణ్



**మల్కాజిగిరి,మే 18, (ప్రజాజ్యోతి) :** మల్కాజి గిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం శోచనీ యమని, ఇందులో పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం, వారి తీరు అస్సలు బాగా లేద ని బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజిగిరి కో కన్వీనర్ కిరణ్ అన్నారు. కార్పొరే టర్ అరెస్ట్ ను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేసి తమ నిరస నను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజా సమ స్యలపై అనునిత్యం పోరా డే కార్పొరేటర్ శ్రవణ్, ఏదో ఒక్క వీడియో ఫార్వర్డ్ చేశాడనే నెపంతో పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్టు చేసి,రిమాండ్ చేయడం అన్యా యమన్నారు. ప్రజాస్వా మ్యబద్ధంగా ఎన్నికైన కార్పొరేటర్ ను తన కార్యాలయం నుంచి బలవంతంగా తీసుకెళ్ళ డం శోచనీయమన్నారు. ఇలాగే గత ప్రభుత్వం వ్యవహరించినందునే నామరూపాలు లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే దారిలో వెళితే వారికి అదే గతి పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధన్ రాజ్, ఉడుత నవీన్, ధర్మ తేజ, శ్రీకాంత్ యాదవ్, అరవిం ద్ యాదవ్,అఖిల్, శరత్, పవన్,మహేంద్రసింగ్, దుర్గాప్రసాద్, రమేష్, సంతూ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి మే 18(ప్రజా జ్యోతి):** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్ట్ జడ్జి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని అత్తెల్లి గ్రామంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సహకారంతో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... చట్టాల గురించి అవగాహన లేకుంటే ఏమి తెలియదన్నారు. చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. అవగాహన ఉండటం వల్ల వారి వారి హక్కుల కోసం హక్కుల సాధన కోసం కృషి చేయవచ్చన్నారు. బడీడు పిల్లలను బడిలో ఉంచాలని, బాల్యంలో అందరూ చదువు కోవాలన్నారు. బాల్యంలో బాల్యవివాహాలు చేయడం నేరమని వివాహ వయస్సు వచ్చాక పెళ్ళిలు చేయాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలు, ఇన్స్యూరెన్స్ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పొలాల వద్ద సరిహద్దుల విషయంలో జరిగే గొడవలు, అన్నదమ్ములు ఆస్తుల విషయంలో జరిగే గొడవలు సివిల్ కేసులకు సంబంధించినవి అని అట్టి విషయంలో కోర్టులను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఎస్సై సత్యనారాయణ, లీగల్ సెల్ న్యాయవాదులు వెంకటేష్, రాము, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణ రెడ్డి, డీఎల్ ఎస్ ఏ సూపరింటెండెంట్ హమీద్, సంస్థ సలహాదారుడు టి. వెంకటయ్య, కో ఆర్డినేటర్ సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్నం, బ్రాంచ్ పోస్టు మాస్టర్ ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలి

* డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ మే 18 (ప్రజా జ్యోతి):** కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు శనివారం గజ్వేల్ మండలం జాలిగాం, బయ్యారం వివిధ గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ప్రభుత్వం రైస్ మిల్లల యాజమాన్యంతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నాడు.ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఆరు నెలలు కష్టపడితే చేతికి చిక్కిన పంట గత రెండు,మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షానికి తడిసి ముద్దయిందన్నాడు.పెట్టుబడికి అప్పులు చేసి పంట పండిస్తే అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నాడు.తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరాడు.తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కేసిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రతి రైతుకు 500 బోనస్ ఇస్తానని హామీని నేటికీ కార్యాచరణ చేయలేదని విమర్శించారు.ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసే దిశగా చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.



## కార్యాలయ పరిసరాల్లో పచ్చదనం కనిపించాలి

**జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్ షాద్ నగర్ ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్**

షాద్ నగర్,మే 18(ప్రజాజ్యోతి): ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ పరిసరాల్లో పచ్చదనం బాగా కనిపించాలని అదేవిధంగా ప్రజలకు అవసరమైన వనరులను కల్పించేందుకు శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ





కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలో ఆర్టిఏ ప్రాంతీయ కార్యాలయాన్ని డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం తోపాటు పరిసరాలను పరిశీలించారు. స్థానిక ఆర్టిఏ అధికారి వాసుతో మాట్లాడి ఇక్కడ పరిస్థితులు వనరుల కు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ఆవరణలో బాగా పచ్చదనం ఉండాలని సూచించారు. ప్రజలకు అందుతున్న సేవల గురించి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని అధికారి, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారి వాసు డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ను పూల బొకేతో సన్మానించారు.

## శ్రీ శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవం

కాప్రా జవహర్ నగర్ మే 18 (ప్రజా జ్యోతి) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిరంజీ రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని సంఘంలో సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు.





అమ్మవారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ హారతిలో పాటు వాసవి సహస్రనామ పారాయణం చేశారు. కుంకుమార్చనలో జేఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్తా, 200 మంది మహిళలు పాల్గొన్నారు. కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలందరికీ ఆర్యవైశ్య సంఘం సభ్యులు చీరలు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ తీర్థప్రసాదాలు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సతీష్, జవహర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి బద్రిష్ గుప్తా, కోశాధికారి పైడి రమేష్ గుప్తా, ఉప కోశాధికారి గట్టు చంద్రశేఖర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అంబేద్కర్ నగర్ అధ్యక్షులు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం బి జె ఆర్ నగర్ అధ్యక్షులు పి. పార్థసారథి గుప్తా, బల్లి శ్రీనివాస్ గుప్తా, బుస సంతోష్ గుప్తా, మా శెట్టి హరీష్ గుప్తా, సోమ సత్యనారాయణ గుప్తా, పోతు గంటి సోమలింగం గుప్తా, కోట సంతోష్ గుప్తా, శ్రీమన్నారాయణ గుప్తా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ జయంతి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానం

కుత్బుల్లాపూర్ మే 18(ప్రజా జ్యోతి) గాజులరామారం లోని శ్రీ శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలతో పాటు, ఆలయ జయంతి ఉత్సవాలకు ఆయన్ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, నర్సింహా రెడ్డి, సురేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## పౌల్ట్రీ రైతులపై విధించిన ఆస్తి పన్ను మినహాయింపు సమంజసమే

**షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన పౌల్ట్రీ రైతాంగం**

షాద్ నగర్,మే 18(ప్రజాజ్యోతి): షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ రైతులపై విధించిన ప్రాపర్టీ టాక్స్ (ఆస్తి పన్ను) మినహాయింపు ఎంతైనా సమంజసమేనని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి రైతాంగానికి న్యాయం చేయడం సముచిత ధర్మమని పౌల్ట్రీ రైతులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి పాత బకాయిల వసూలు గురించి షాద్ నగర్ మున్సిపాలిటీ పౌల్ట్రీ రైతులకు జారీ చేసిన ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ మంత్రికి విన్నవించిన నేపథ్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యేను పౌల్ట్రీ నాయకులు కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కలుసుకుని తమ సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం హర్షనీయమని వారితో అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని అనుసరిస్తూ పాతబాకిలను పూర్తిగా రద్దు చేయమని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరడం పట్ల అభినందించారు. రైతాంగం సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని తమకు ఉపశమనం కల్పిస్తే ప్రతి ఒక్కరికి ఎంతో గొప్ప మేలు చేస్తుందని వారు అన్నారు. చటాన్ పల్లి మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి పౌల్ట్రి రెట్కతులు



కాపారామారావు, మదమంచి ఆనందరావు, వెంకట్ నారాయణ, మన్నవ సాంబశివరావు, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై లక్ష మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

**– ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం**

**– స్వేచ్ఛ వ్యవస్థాపకుడు కిరణ్ చంద్ర**

శేరిలింగంపల్లి,మే18(ప్రజాజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై



ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నట్లు స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర తెలిపారు. ఈ మేరకు హైదరాబాదు,గచ్చిబౌలి లోని స్వేచ్ఛ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఐఐఐటీ హైదరాబాద్,ఓజోన్టెల్ కమ్యూనికేషన్స్, మెటా సహకారంతో చేపట్టామన్నారు. స్వేచ్ఛ అనేది ఉచిత సాఫ్ట్‌వేర్,ఉచిత నాలెడ్జ్ ను అందించే లాభాపేక్ష లేని సంస్థ అన్నారు. ఈ వేసవిలో విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 'సమ్మర్ ఆఫ్ ఏఐ'పై ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలుగు భాషా కేంద్రీకృత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) అభివృద్ధికి స్వేచ్ఛకు సహాయం చేస్తూనే.. ఏఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయనున్నామన్నారు. అనగానే అందరికీ చాట్ జీపీటీ గుర్తుకువస్తుంది. తెలుగులో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయా అన్న సందేహం సహజం! ఇంగ్లీషు భాష మినహాయించి ఇతర భాషలలో ఈ టెక్నాలజీ అందుబాటుకి సంబందించి పరిమితులున్నాయి. భారతీయ భాషల విషయానికి వస్తే మరీ అంతంత మాత్రమే. మన భారతీయ భాషలలో సొల్యూషన్లు అందుబాటులోకి తీసుకురావాలనే ఆకాంక్షతో బయలుదేరిన స్వేచ్ఛ, స్వేఛ్ఛా చందమామ కథలు, సాధారణ పౌరులు సైతం యంత్రాలని తమ గొంతుకతో యంత్రాలతో సంభాషించేటువంటి పరిష్కారాలను ఇప్పటికే చూపింది. మరొక అడుగుగా ఒక పరిపూర్ణమైన తెలుగు భాషలో ఒక అంటే చాట్ జీపీటీ వంటి పరిష్కారాన్ని తయారు చేసే ప్రక్రియను ప్రారంభించింది. దీని సాధనకై ఒక లక్ష (శత సహస్ర యాగం) మంది ఇంజనీరింగ్, సాంకేతిక/ఇతర విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నది. ఇంగ్లీషు భాష ఒక రెసోర్స్ రిచ్ భాష అని, ఇతర భాషలలో ఈ తరహా సాఫ్ట్వేర్లను తయారు చేయటానికి సరిపడ డేటా ఉండదని పాశ్చాత్య దేశాలలోని కంపెనీల మేధావులు వాదిస్తున్నారు! మూడువేల అయిదు వందల యేళ్ళ చరిత్ర కలిగిన తెలుగు భాషా, సంస్కృతి మన జానపదాలలో, కథలలో, పాటలలో, నుడికారాలు, మాండలీకాలలో, కళా రూపాలలో, ఉత్పత్తి క్రమంలో పాడే పాటలు తదితర రూపాలలో నిక్షిప్తమైఉంది. లక్ష మంది విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకి స్వేచ్ఛ,సంయుక్తంగా ఎం ఈ టి ఏ సహకారంతో శ్రీకారం చుట్టాయి. ఈ ఇంటర్న్‌షిప్ తొలి బ్యాచ్ పదివేల మందితో ప్రారంభమయ్యింది. భాషా సుసంపన్నమైన మన తెలుగు సంపదను ఈ ఇంటర్న్‌షిప్‌లో ఒక్కో విద్యార్థి కనీసం యాభై మందిని కలిసి తమ ప్రాంతాలలో,వివిధ మాండలీకాలలో ఉన్న ఈ సంపదను డాక్యుమెంట్ చేసి, అలా రూపొందించన డేటా సెట్ల మీద ఏ ఐ ట్రెనింగును పొందనున్నారు. ఇది ప్రపంచంలోనే వినూత్నమైన ఒక విశిష్ట ప్రయోగం! ఈ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనే విద్యార్థులకు ఏ ఐలో నిష్ణాతులైన వారు తర్ఫీదునిస్తారు, నెలరోజుల పాటు ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేశిన వారికి సర్టిఫికెట్‌లను ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఓజోన్టెల్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీటీవో చైతన్య చౌక్కారెడ్డి,సెక్రటరీ, స్వేచ్ఛ, ప్రవీన్ చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

**– ఈసీ రిజిస్టర్డ్ సెల్ డిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ కాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**– ధరణి సమస్యలను అసలు పరిష్కరిస్తారా? – బిజెపి నాయకులు మల్గారి వైభవ్ రెడ్డి**

చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి): ధరణి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని బిజెపి నాయకులు వైభవ్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి ని బంగాళాఖాతంలో పడేస్తానన్న మాటలు ఏమయ్యాయి ప్రశ్నించారు. ధరణి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందన్నారు. కోర్టులో భూవివాదాలు పరిష్కారమైనప్పటికీ ప్రోహిబిటెడ్ లిస్టు నుంచి భూమికి సంబంధించిన సర్వే నెంబరు తీసివేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల కోసం రెవెన్యూ సదస్సులు పెట్టడం లేదని ప్రజల మధ్యకు రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వారు గ్యారెంటీ హామీలకు బడ్జెట్లో పైసలు లేవని అంటున్నారని ధరణికి ఏమైనా డబ్బులు ఖర్చు



అవుతాయని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ఆడపిల్లలు పెళ్లిళ్ల కోసం భూములు అమ్మలనుకునే పేద మధ్యతరగతి కుటుంబాలకు చిన్న సమస్య వచ్చినా భూమిని అమ్మ లేక ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీసర్ చుట్టూ తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో ధరణి సమస్యల కరెక్షన్ ను ఎప్పటి లోగా పరిష్కరిస్తారని సీఎంను ప్రకటన ద్వారా సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ తుగ్లక్ పాలన అన్న రేవంత్ నేడు రాష్ట్రంలో మీరు చేస్తున్న పాలన ఏమన్నాలని అడిగారు. ఏసి రూమ్ లో ఉండి కాలక్షేపణ చేయడం కాదు ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యకు వస్తే సమస్యలకు సమాధానాలు దొరుకుతాయన్నారు. ధరణిలో మిస్సింగ్ సర్వే నంబర్లు మ్యూటేషన్ కోర్టు కేసులు ప్రోహిబిటెడ్ లాంటి అనేక సమస్యలు ఉన్నాయని ధరణి సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వోలకి అధికారం ఇస్తారా లేదా మండలానికి ఒక కలెక్టర్ ను నియమిస్తారా. రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ధరణి సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించి పరిష్కరించాలన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం పై 'కార్పొరేటర్' ఆగ్రహం

**మౌలాలి లో...ఆరు నెలలుగా నిలిచిన అభివృద్ధి పనులు**

**పనులు చేయనప్పుడు... అధికారులకు జీతాలు ఎందుకు....?**

**మున్సిపల్ పన్నులు ఎందుకు చెల్లించాలి**

**మూడు రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించక పోతే...అధికారులు ఇళ్ళు ముట్టడిస్తాం**

**: కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్**

మౌలాలి, మే 18, (ప్రజాజ్యోతి): మౌలాలి ఆర్టీసీ కాలనీలోని రోడ్డు పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం పట్ల డివిజన్



కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె ఆర్టీసీ కాలనీలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఇక్కడ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు నిలిపి వేయడంతో కార్పొరేట ర్ ,అధికారుల పని తీరును తప్పుపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఆర్టీసీ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసినప్పటికీ ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఆరు నెలలు గా అధికారులకు చెబు తూనే ఉన్నామని, ఎప్పు డు చెప్పినా ఇదిగో అదిగో అంటూ దాటవేస్తున్నారని తెలిపారు. అధికారులు ఆరు నెలల నుంచి మౌలాలిలో ఏ ఒక్క అభివృద్ధి పని చేపట్టడం లేదని, కానీ మౌలాలికి సంబంధించిన అధికారులు అందరూ ఆరు నెలలు గా జీతాలు తీసుకుంటూనే ఉన్నారని,పనులు చేయనప్పుడు వారు ఎందుకు జీతాలు తీసు కుంటున్నారని ప్రశ్నించా రు. ప్రజల పన్నుల డబ్బులతో మీరు జీతాలు తీసుకుంటారు కానీ, వాళ్ల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు మాత్రం చేసి పెట్టరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నులు కట్టకపోతే ఫైన్లు వేసి ముక్కు పిండి వసూలు చేసే అధికారులు, అభి వృద్ధి పనులకు మాత్రం సాకులు చూపి పనిని తప్పించుకుంటారని,అలాంటప్పుడు మీరు తీసుకునే జీతాలు ఏదో ఒక కూడా సాకు చూపి తీసుకోవద్దని సూచిం చారు. ఏ రాజ్యాంగేతర శక్తి ఈ పనులు ఆపుతుం దో ప్రజలకు తెలపాలని ఆమె డిమాండ్ చేశారు. శాంక్షన్ అయిన రోడ్లన్నీ ఆపిస్తున్న ప్రభుత్వం ఇక ముందు కూడా ఏం చేస్తది...? అంత చేతగాని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. రోడ్ తవ్వి పోయడంతో ఆర్టీసీ బస్సులు రాక పోకలు నిలిచి పోయాయని, గుంతలు తేలిన రోడ్ పై ప్రతి రోజు అనేక మంది వాహనదారులు అదుపు తప్పి కింద పడి గాయాల పాలవుతున్నా అధికారు లకు చీమకుట్టినట్లైనా లేదని ధ్వజమెత్తారు. రెండు మూడు రోజుల్లోఈ రోడ్డు పనులు ప్రారంభిం చక పోతే,అధికారుల ఇళ్ళు ముట్టడిస్తామని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హెచ్చరించారు.

## ప్రేక్షకుల ముందుకు 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' సిరీస్

హైదరాబాద్, మే 18 (ప్రజా జ్యోతి) : 'ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్'తో భారతదేశ స్వాతంత్ర్యం గురించిన ప్రపంచానికి తెలియని అధ్యాయాన్ని మన ముందుకు తీసుకురావడంలో భాగంగా నిఖిల్ అద్వానీ, సోనీ లైవ్ తో భాగస్వామ్యం చేసుకున్నట్లు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సోనీ లైవ్, ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్‌లు 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' అనే సిరీస్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి భాగస్వామ్యం చేసుకున్నాయన్నారు. 'అర్ధరాత్రి స్వాతంత్ర్యం' యొక్క గ్రిప్పింగ్ రాజకీయ డ్రామాలో



మునిగిపోండి, ఇది భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు, విభజన కాలంలో జరిగిన సంఘటనలు, కీలకమైన క్షణాలను సంక్లిష్టంగా మన ముందుకు తీసుకురావడం ఈ సిరీస్ ఉద్దేశ్యం అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దిగ్గజ వ్యక్తుల పాత్రలను సిద్దాంత్ గుప్తా, చిరాగ్ వోహ్రా, రాజేంద్ర చావ్లాతో సహా ప్రముఖ తారాగణాన్ని కలిగి ఉన్న ఈ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్(మోనిషా అద్వానీ, మధు భోజ్వానీ) స్టూడియోనెక్స్ట్, సోనీ లైవ్ తో కలిసి నిర్మించిన ఈ సిరీస్‌కు, నిఖిల్ అద్వానీ షోరన్నర్, డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అభినందన్ గుప్తా, అద్వితీయ కరేంగ్ దాస్, గుందీప్ కౌర్, దివ్య నిధి శర్మ, రేవంత సారాభాయ్, ఏతాన్ టేలర్ లు కథను అందించారని చెప్పారు.

## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్స్ స్నాచర్ల హల్ చల్

కీసర. మే.18(ప్రజా జ్యోతి) : కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోనీ అంకిరెడ్డిపల్లి గ్రామంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. జెల్ల రాములమ్మ వృద్ధురాలు ఒంటరిగా తన ఇంటి కాంపౌండ్ లో ఉన్న సమయంలో ఏకంగా కాంపౌండ్ లోకి వచ్చి మెడలోని నాలుగు తులాల పుస్తేలా తాడు దొంగలించిన దుండగులు. వృద్ధురాలు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో తెలిసిన వాలు ఈ పనికి పాల్పడ్డారని బాధితురాలు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు , కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహొత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్**

కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) : అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహొత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్



గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్, సందీప్ ముదిరాజ్, దండే శ్రీనివాస్, అనిల్ రెడ్డి, రమణ చారి, నర్సింహ చారి, గోపి చారి, కమ్మరి రామకృష్ణ చారి, రమేష్ చారి, వెంకట్ స్వామి, నవీన్ రెడ్డి, రాము, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం హామీలు ప్రజలకు చేర్చింది సోషల్ మీడియా

**సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సమావేశంలో సీఎంను కలిసిన చేవెళ్ల సోషల్ మీడియా ఇన్చార్జి దినేష్**

చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని దస్పల్ల హోటల్లో అన్ని నియోజకవర్గాల నుండి వచ్చిన సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి లంచ్ చేసి



ఫోటో సెషన్ నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ల నుంచి అసెంబ్లీ ఇన్చార్జ్ దినేష్ కుమార్ వారి మిత్రబృందం ముఖ్యమంత్రినీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హస్తం హామీలను ప్రజలకు చేర్చింది సోషల్ మీడియా వారియర్స్ అని అన్నారు. సోషల్ మీడియా వారియర్స్ తోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వారి ముందే గౌరవంగా చెప్పుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దయాకర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కో ఆర్డినేటర్ మాణిక్యం, మండల కోఆర్డినేటర్ అస్లం, బురాన్ సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే

- తాండ్రియాల బీజేపీ నాయకులు



**కథలాపూర్, మే 18(ప్రజాజ్యోతి):** అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని తాండ్రియాల బిజేపి నాయకులు అన్నారు. బిజేపి రాష్ట్ర నాయకులు ఎంపి బండి సంజయ్ పిలుపుమేరకు శనివారం అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బిజేపి నాయకులు పరిశీలించారు. కొనుగోలు తూకం వేసి ఉంచిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడంపై బిజేపి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొలకెత్తిన ధాన్యంతో నిరసన తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి నెల రోజులు గడిచిపోతున్నాయని ఇప్పటి వరకు సకాలంలో కొనుగోలు చేయడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో కోతలు విధిస్తూ కొనుగోలు చేస్తున్నారని అదనంగా లారి డ్రైవర్లకు రూ.2 నుండి 4 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. రైతులను ఆదుకోవడానికి వరికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు రకం ధాన్యాన్ని పండిస్తారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని మెలికపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోందని, వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు వివిధ గ్రామాల్లో బిజేపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు గడ్డం జలంధర్ రెడ్డి, రాచకొండ అంజయ్య, బైకని రాజు, నర్శరెడ్డి, నల్ల రాజీరెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల సందర్శన



**రాజన్న సిరిసిల్ల, మే 18:** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సూచనలతో జిల్లా పార్టీ అదేశాల మేరకు వీర్లపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి శనివారం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. లాల్ సింగ్ తండా కొనుగోలు కేంద్రము, అడవి పధిర కొనుగోలు కేంద్రము, రంగంపేట కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాల్ సింగ్ తండా వడ్లు తూకము వేయడము పూర్తి అయిందని, కానీ లారీలు రావడము లేదని తెలిపారు. అలాగే రైస్ మిల్లులలో ధాన్యము లారీలు తొందరగా అన్లోడ్ కావడం లేదని, ఇంకో 4 లారీలు అయితే ఐపోతదని అన్నారు. అడవి పధిరలో ఇంతవరకు కొందరు రైతుల గోస చూస్తే చాలా భాధగా ఉందని, కొందరు ఏప్రిల్ మొదటి వారంలో వరి కోత కోయడము జరిగిందని, ఇంత వరకు ధాన్యము పోలేదని తెలిపారు. మొలకలు వచ్చినవి అని, మహిళ రైతు చాలా ఆవేదనతో చెప్పడము జరిగిందన్నారు. ఇక్కడ కనీసము 8 లారీల ధాన్యము ఉన్నదని, రంగంపేట కొనుగోలు కేంద్రములో 2 లారీలు ధాన్యము తూకము వేసి రెడీగా ఉన్నవని, లారీలు రావడము లేదు అని, కొనుగోలు కేంద్రము ఇంఛార్జిలు చెప్పడము జరిగిందన్నారు. వెంటనే ఏపీఎంకు డీహెచ్వోకు లారీ యూనియన్ కాంట్రాక్టర్ కు పోన్ చేసి మాట్లాడటము జరిగిందన్నారు. అలాగే వర్షాలు పడుతున్నావని, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున తొందరగా లారీలు పంపి కొనుగోలు కేంద్రము నుండి రైస్ మిల్లులకు ధాన్యము తరలించాలని డీహెచ్వోతో మాట్లాడటం జరిగిందన్నారు. సాధ్యమైనంత త్వరగా 2 లేదా 3 రోజులలో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యము తరలిస్తామని డీహెచ్వో చెప్పడం జరిగిందన్నారు. అలా కానీ యెడల రైతుల పక్షాన ధర్నా చేస్తామని తెలపడం జరిగినదన్నారు. మండలములోని మిగతా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ధాన్యము రైస్ మిల్లులకు చేరిందని, కేవలము ఈ మూడు కేంద్రము లలో మాత్రమే ధాన్యము ఉందని చెప్పడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి, లకావత్ శక్తి కేంద్రము ఇంఛార్జిలు మాలోతు లకపథ్ భూక్యా రమేష్, శ్రీనివాస్, బాజిరెడ్డి రాజు, బట్టు పేర్యా బూత్ అధ్యక్షులు రాజు, లకవతు అముదాల అజయ్య, దర్ సింగ్, సతీష్, విజయ్ గుగులోత్ పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయడంపై రైతుల హర్షం

- జిల్లా అధికారులకు నేరెళ్ల అన్నదాతల కృతజ్ఞతలు





**రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి):** తమ గ్రామంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించి ఖాతాల్లో డబ్బులు వేయించిన జిల్లా అధికారులకు నేరెళ్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు వేగంగా పూర్తి చేయడంపై హర్షం వారు వ్యక్తం చేశారు. తంగళ్లపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల, బస్వాపూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అలాగే పలు రైస్ మిల్లులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూచించారు. తరలింపు కోసం లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు అతను కలెక్టర్ తో మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి: వార్షికోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్ మే 18 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల వాసవి మాత దేవాలయంలో శనివారం వాసవి మాత జయంతి... వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువ గా జరిగాయి..ఉదయం గణేష్ పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి... అనంతరం అమ్మవారికి అభిషేకం.. అంతకు ముందు పెద్ద ఎత్తున హెూమాలు.. కుంకుమ పూజలు జరిగాయి.. సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.. అమ్మవారి ఊరేగింపు వాసవి మాత దేవాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా వేణుగోపాలస్వామి దేవాలయం నుండి వాసవి మాత దేవాలయం వరకు శోభయాత్ర జరిగింది.. పూజారులు చంద్రశేఖర్ శర్మ , సంతోష్ శర్మ పలువురు పూజారులు పాల్గొని అమ్మవారి జయంతి, వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిపించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తుంది

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



**రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి):** రైతులు వరి కోతలు మొదలుపెట్టి నెలరోజులపై అతుందని, ఇప్పటి వరకు వడ్లు కళ్ళాలల్లో అకాల వర్షాలతో తడిసి మొలకెత్తుతున్నటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోళ్ల విషయంలో మొద్దు నిద్ర వహిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. శనివారం వడ్ల కళ్ళాలను సందర్శించి, మీడియా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని అన్నారు. వడ్ల కొనుగోలు జరిపే వరకు ప్రతీ రోజు బిజెపి నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, సంటీ మహేష్, కోల కృష్ణ స్వామి, గోపు బాలరాజు,మైలారం శ్రీనివాస్, గుడిసె మనోజ్,మెరుగు లక్ష్మణ్, పిన్నింటి హనుమండ్లు,వాసం మల్లేశం యాదవ్,లక్ష్మిరాజం, బోనాల శివ, కుమ్మరి మారుతి, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

**రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి):** ఈ నెల 24 వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ దాకా ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఫస్ట్ ఇయర్ వారికి ఉదయం..**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 24 వ తేదీ నుంచి వచ్చే నెల (జూన్ 1 వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. ఫస్ట్ ఇయర్ వారికి పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా, సెకండ్ ఇయర్ వారికి 2.30 గంటలకు మొదలై 5.30 గంటల దాకా చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 2222 మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 1412 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, సెస్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీ(బాలికల) బద్దెనపల్లి, సాయి శ్రీ జూనియర్ కాలేజీ అనంతనగర్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ సాయి నగర్ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**పర్యవేక్షణకు బృందాలు..**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. డీఈసీలు ఇద్దరు, చీఫ్ సూపరింటెండెంట్లు 14, డిపార్ట్ మెంటల్ అధికారులు 14, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు 4, సిట్టింగ్ స్క్వాడ్ ఇద్దరు, ఫ్లయింగ్ స్క్వాడ్ ముగ్గురు, కస్టోడియన్స్ ఇద్దరిని నియమించామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్ తెలిపారు.

# పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి

- 31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు
- 2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలింపు
- 28,612 రైతుల ఖాతాల్లో రూ.344 కోట్లు జమ
- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో (2023-24) యాసంగి సీజన్ ధాన్యం సేకరణ మరో పది రోజుల్లో పూర్తికానుందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 259 ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని వెల్లడించారు. ఐకేపీ, పిఎసిఎస్ డీసీఎంఎస్, మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వివరించారు. ఇప్పటిదాకా దాదాపు 31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేసి, 2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు. 28,612 రైతుల ఖాతాల్లో రూ.344 కోట్లు జమ చేశామని వెల్లడించారు.

**శిక్షణ అందించి ఏర్పాట్లు..**

ఏడాది యాసంగి సీజన్ ధాన్యం సేకరణ కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పక్కా ప్రణాళికతో ధాన్యం సేకరణకు ఏర్పాటు చేయించారు. ముందస్తుగా ఆయా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు పలుమార్లు శిక్షణ ఇప్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తూకం వేసే యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్ తదితర సామాగ్రి ముందుగానే తరలించేలా ఏర్పాటు చేశారు. ఈసారి నూతనంగా ఐరిష్ యంత్రాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే ఏప్రిల్ ఒకటో తారీఖున జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం**

జిల్లాలోని రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వాతావరణ శాఖ సమాచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు చేరవేశారు. ఏ రోజు వర్షం కురిసే అవకాశం ఉందో ముందస్తుగానే సమాచారం అందించడంతో ధాన్యాన్ని తడవకుండడా టార్పాలిన్లు అందజేసి జాగ్రత్తగా కాపాడే చర్యలు చేపట్టారు. లారీలను కూడా అందుబాటులో ఉంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించారు.

**పౌర సరఫరాల శాఖ కమిషనర్ తనిఖీ**

జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల అలాగే పలు కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ ఈ నెల 8వ తేదీన తనిఖీ చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దాన్యం తడవకుండా కింద పైన టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ట్యాబ్ ఎంట్రీలు ఆన్లైన్లో వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని ఆదేశించారు. కమిషనర్ పర్యటనతో కొనుగోలు కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టి దాన్యం కొనుగోలు వేగంగా పూర్తయ్యాలా అధికారులు చర్యలు తీసుకున్నారు.జిల్లాలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యం సేకరించడంతో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాన్యం సేకరించి తమ ఖాతాలో డబ్బులు జమ చేసిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**పక్కా ప్రణాళికతో సేకరణ..**

జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాం. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇప్పించి, వారికి కావాల్సిన యంత్రాలు ఇప్పించాం. రైతులకు ఇబ్బందులేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయించాం.

# రుద్రంగి మండల కేంద్రంలో చిరుతపులి కలకలం



**రుద్రంగి మే 18 ప్రజా జ్యోతి:** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల లో చిరుతపులి కలకలం గోరిలాల్వ నల్లగుట్ట ప్రాంతంలోని చిట్టపురం గంగాధర్ అనే రైతుకు చెందిన గేదెదూడపై చిరుతపులి దాడి చేసి చంపినట్లు రైతులు తెలిపారు.. వారు మాట్లాడుతూ గేదె దూడను గుడిసెలో కట్టేసి ఉంచామని రాత్రి సమయంలో చిరుత దాడి చేసి చంపిందాని రైతు తెలిపాడు,గుడిసె చుట్టూ చిరుత కాలి వెలిముద్రలు కనిపించాయని తెలిపాడు,సంవత్సరం పాటు కపడుకున్న లేగా దూడను చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు..నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుందని ఆ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు..

# జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి - బయో మెట్రిక్ హాజరు దృష్ట్యా పరీక్షా కేంద్రంలోకి అనుమతి
- ఉదయం 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదు - హాల్ టికెట్తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలి
- సిసి కెమెరాలు, పోలీస్ బందోబస్తులో పరీక్ష నిర్వహణ - అభ్యర్థులు ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్ళి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో 4699 మంది అభ్యర్థులకు 15 పరీక్షా కేంద్రాల ఏర్పాటు - టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి):** జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , అదనపు కలెక్టర్ పి.గౌతమిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్ 1 పోస్టులకు ఫిబ్రవరి లో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రూప్ 1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్ లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్ లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలనీ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9-00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10-00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,



బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలు రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీ లను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్న పత్రాల, ఓ.ఎం.ఆర్ షీట్ లో భద్రతకు స్ట్రాంగ్ రూం లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, జిల్లాలో 4699 మంది అభ్యర్థుల కోసం 15 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష






సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి,బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లా కు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

## టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి

ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని



అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్ కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజిఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆమె సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆమె పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

## ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న: ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, మే 19, ప్రజాజ్యోతి:

ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకులపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని



పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు, నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వార్థం కోసం గెలిపించుకున్న పట్టభద్రులకు అన్యాయం చేసి ఎమ్మెల్యే పదవి వస్తుందని, తన స్వలాభం కోసం ఎమ్మెల్సీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీ చేశాడని ఆరోపించారు. అలాంటి స్వార్ధపరుడిని గెలిపించుకున్న మనం నిజాయితీపరుడైన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి తీన్మార్ మల్లన్న కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం కష్టపడే వారికి ఫలితం ఉంటుందనన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య దేవానాయక్, జిల్లా నాయకులు కోరం సురేందర్, ఎంపీపీ భూక్య రాధ, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్య రవీందర్ సింగ్, భూక్య చంద్రకళ, ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, బండ్ల శ్రీనివాస్, బోడ సరిత, సర్దార్, బన్సీలాల్, గణేష్, భూక్య సైదులు, మూడ్ సంజయ్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

టేకులపల్లి, మే19, ప్రజాజ్యోతి:

ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం, భారత కార్మికుల సామాఖ్యా జిల్లా కమిటీల పిలుపులో భాగంగా శనివారం ఎంపీడివో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు డి. ప్రసాద్, ప్రజల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ రాంచందర్ లు మాట్లాడుతూ ఉపాది హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ. 750 చెల్లించాలని, పనిముట్లను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని కోరారు. గత నెల రోజుల నుండి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వారి అకౌంట్లో డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, నాయకులు కోడం రాజు, జరుపుల లక్ష్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సబ్ జైల్ ను తనిఖీ చేసిన డిస్ట్రిక్ట్ జడ్జి వసంత్ పాటిల్

భద్రాచలం,మే 18, ప్రజాజ్యోతి:

భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కొత్తగూడెం, చైర్మన్ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి )శ్రీ వసంత్ పాటిల్ శనివారం



తనిఖీ చేసారు. ఈ తనిఖీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు చేసినట్లు తెలిపారు. జైలు యొక్క పరిసరాలు, బెరకులకు ఉన్న వసతి, భోజనం సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ లాయర్ ని పెట్టుకునే సౌకర్యం గురించి వివరించారు. జిల్లా జడ్జి తో పాటు స్థానిక భద్రాచలం కోర్టు కి ఇంచార్జి ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ కె. సూరిరెడ్డి ఉన్నారు, ఖైదీలకి ఉన్న వసతి వెసులుబాటు ను జైలర్ ఉపేందర్ చక్కగా వివరించారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి

వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



ప్రియాంక అల అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏఆర్వో లు, నోడల్ ఆఫీసర్లు మరియు తాసిల్దార్లతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 55 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు. 76 మంది పివోలు, 76 మంది ఏపీవోలు, 160 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ విధులకు సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కు ఏర్పాట్లు



చేయాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 40,106 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 22,590 మంది పురుషులు, 17516 మంది మహిళలు ఉన్నారన్నారు. 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 5ఎంసిసి బృందాలు ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీ బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

అనంతరం ఆర్డీవోలు, తాసిల్దార్లతో పెండింగ్ లో ఉన్న ధరణి, మీసేవ, ప్రజావాణి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో దరఖాస్తులు అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంలో విద్యార్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ తదితర దరఖాస్తులు అన్ని సత్వరమే పరిష్కరించాలని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నిటిని పరిష్కారానికి సత్వరమైన చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తుల పనులన్నీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, ఎన్నికల సూపర్డెంట్ దార ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్, నోడల్ ఆఫీసర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..

### విద్యుత్ పునరుద్ధరణకై చర్యలు చేపట్టాలి

కల్లూరు మే 18(ప్రజా జ్యోతి):

మండలం లో పెద్దకోరుకొండి గ్రామం నుండి బస్వాపురం వెళ్లే బిటి రోడ్డు నందు ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. భూమికి సమాంతరంగా ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ఉండటంతో ప్రజలు,ఆ మార్గం ద్వారా వెళ్లె



వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుకి ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ చూసి అక్కడకు వచ్చేసరికి బిక్కుబిక్కుమంటూ అరచేతులతో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ప్రజలు తెలిపారు. కొన్ని నెలలుగా ఈ రోడ్డు పోస్తున్న తరుణంలో ప్రజలు ఎంతో భయభ్రాంతులకు గురి అయినారు. అయినా ఏ అధికారి కన్నెత్తి చూడలేదు ఇటు రోడ్డు సంబంధించిన కాంట్రాక్టర్ గాని విద్యుత్ శాఖ అధికారులు గానీ రోడ్లు భవనాల అధికారులు గాని ఎవరు ఈ విషయంపై పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపించారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తొలకరి వర్షాలు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు వ్యవసాయ పనులు చేసుకొనుటకు ముందుకు వస్తున్నారు. ఇలాంటి తరుణంలో వరి నారులు పోసుకోనుటకు విద్యుత్ మోటర్లు ఉపయోగం చాలా ఉన్నందున వాటిని ఉపయోగించుటకు విద్యుత్ సరఫరా లేకపోవటం వల్ల రైతుల ఇబ్బంది గురి అవుతున్న తరుణంలో వెంటనే ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు మీద పెట్టి ఎలాంటి ప్రమాదం జరగకుండా సప్లయి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు ప్రాదేయ పడుతున్నారు. ఇప్పటివరకు ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ పునరుద్ధరణ విషయంలో ఉన్న సమస్య అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం వల్ల రైతులకు ఇబ్బందికరంగా మారే పరిస్థితిలు ఉన్నాయి. ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై దృష్టి సారించి ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టి రైతులు యొక్క వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేపట్టాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.

**ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకుంటాం మండల విద్యుత్ శాఖ అధికారి తిరపయ్య...**

ఇట్టి విషయంపై పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ ఏఈ ని వివరణ కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారము కోసం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్

ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి.

అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో







వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు.

పాఠాశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజావారి పనుల పురోగతిపై పర్యవేక్షన చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్ సిఇఓ పి వినోద్, పి.ఆర్, ఎస్. ఇ. చంద్రమౌళీశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ. లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యూ ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపేటలో తల్లి, ఇద్దరు కూతుర్లను చంపిన కసాయి తండ్రి..

### గ్రామంలో విషాద ఛాయలు

తల్లాడ, మే 18 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో కసాయి తండ్రి తల్లి పిచ్చమ్మ తోపాటు ఇద్దరు కూతుర్లు నీరజ(9), ఝాన్సీ (6)హత్య



చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గత 12 సంవత్సరాల క్రితం కల్లూరు మండలం లోకారం గ్రామానికి చెందిన దుర్గాను పెళ్లి చేసుకున్నాడు. త్రివేణి అనే మహిళతో పిట్టల వెంకటేశ్వర్లు సహజీవనం కొనసాగిస్తున్నాడు. సంవత్సరం నరక్రితం పిట్టల వెంకటేశ్వర్లు చేసుకున్న భార్యను హత్య చేశాడు. కానీ అప్పుడు కుల పెద్దలు కుటుంబ సభ్యులు కలిసి ఎలాంటి కేసు లేకుండా సామరస్యంగా పరిష్కారం చేశారు. కానీ కథ కొన్ని రోజులు కొన్ని రోజుల నుండి పిట్టల వెంకటేశ్వర్లు తల్లి కాడికి వచ్చి తనపై తన వద్ద ఉన్న ఎక్కడ ఉన్నారో భూమిని తనకు రాసీయాలని పదేపదే ఒత్తిడి చేస్తున్నాడు. ఈ క్రమంలో తల్లి ఆస్తి ఎట్టి పరిస్థితుల్లో నీకు రాసి ఇవ్వను, పిల్లలు ఇద్దరు ఉన్నారు వాళ్ళకి కావాలి వాళ్లకి జీవితం ఇవ్వాలి అని తెగేసి చెప్పడంతో శుక్రవారం రాత్రి ఇంటికి వస్తున్నాను అని తల్లికి పిట్టల వెంకటేశ్వర్లు కబురు పంపాడు. ఏం జరిగిందో ఏమో తెలియదు తెల్లవారుపాటికి తల్లితో పాటు తన ఇద్దరు కూతుర్లను పిట్టల వెంకటేశ్వర్లు హత్య చేసి వెళ్లిపోయాడు. ఈ హత్యా లో పిట్టల వెంకటేశ్వర్లు సహజీవనం కనిపిస్తున్న త్రివేణి కూడా సంబంధం ఉందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఏసిపి రెహమాన్, సాగర్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించి మృతదేహాలను ఖమ్మం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. దీంతో ఈ వార్త ఒక్కసారిగా బయటకు రావడంతో జిల్లా మొత్తం ఉలిక్కిపడింది.



## గుండెపోటుతో సిపిఎం సీనియర్ నేత వెంకటాచారి మృతి

### నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు

తిరుమలాయపాలెం, మే 18, ప్రజా జ్యోతి :

మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన సిపిఎం శాఖ సభ్యుడు సీనియర్ నాయకుడు చింతోజు వెంకటాచారి గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతి వార్త తెలుసుకున్న



సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఎం శ్రేణులు వెంకట చారి భౌతికయాన్ని సందర్శించి భౌతికయంపై అరుణ పతాకం కప్పి నివాళులు అర్పించారు అనంతరం అంతిమయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటాచారి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశాడని ఆయన మృతి పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మట్ట కరుణశ్రీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, దాసరి మహేందర్, పుసులూరి వీరభద్రం, భూక్య వెంకన్న, బోడ బాలు, బోడ ధర్మా, టిఆర్ఎస్ మండల నాయకులు మట్ట కృష్ణారావు, తమిర వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దాసరి భద్రయ్య, కుర్నవేల్లి మోహన్ రావు, షేక్ ఖాదర్, షేక్ కళామీ తదితరులు పాల్గొన్నారు.

## నేడే అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం

### మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభను జయప్రదం చేయండి. సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు

బోనకల్, మే 18, ప్రజా జ్యోతి:

డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభకు యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయలని సిపిఎం మండల కార్యదర్శి దొండపాడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.



ఖమ్మం ఖానాపురం హవేలీలోనే 11వ డివిజన్ కవిరాజ్ నగర్, వరదయ్య నగర్ ప్రాంతాలలో బహిరంగ సభను, కవాతునీ జయప్రదం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పోరాట యోధుడు,డి.వై. యఫ్.ఐ జిల్లా యువ కిషిరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ,ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. భవనానికి డి.వై.యఫ్.ఐ జిల్లా యువకిషోరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ భవన్ గా పెరుపెట్టడం చాలా హర్షించాల్సిన విషయం అన్ని అన్నారు. ఖమ్మం జిల్లాలో డి.వై.యఫ్.ఐ ఉద్యమ ప్రస్థానంలో రామకృష్ణ అన్నది చెరగని ముద్ర అన్ని అన్నారు. డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభకు మండలంలో యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్

బోనకల్,మే18,ప్రజాజ్యోతి:



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి వారికి దగ్గరగా ఉన్న తీన్మార్ మల్లన్న ప్రభుత్వం గుర్తించి ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్ అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఉన్న పట్టభద్రులు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం

మొదటిపేజీ తరువాయి..

సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ



వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధాన మిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరుగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

# సీఎం రేవంత్‌తో సినీ దర్శకుల భేటీ

## డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం

హైదరాబాద్,మే18: ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు' అని చెప్పారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా కలిశారు.



# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి రాష్ట్ర పబ్లిక్ కమిషన్ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి మే 18 ప్రజా జ్యోతి.

గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు లు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకు రాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని



జిరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా వుండేలా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదు, కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10=00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 18600 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్ధిఖి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, ట్రాన్స్కో డి.ఇ. బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ. ఓ. అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ మహేందర్ రెడ్డి

భువనగిరి,మే 18(ప్రజాజ్యోతి):

గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లుకు,పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు.శనివారం నాడు ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టీ ఎస్ పి ఎస్సి గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షిసూ ప్రశాంత వాతావ రణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటను నియ మించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు,రీజనల్ కోఆర్డినేటరు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని,వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని, ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని తహశీలుదారు స్థాయి అధి కారిని ఫ్లయింగ్ స్క్వాడ్స్ గా ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం,పూర్తి చేయాలని తెలిపారు.పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు,గాడ్జెట్స్,సెల్ ఫోన్స్ వెంట తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జీరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలలో పరిశుభ్రంగా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం




గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుంది కాబట్టి సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.

రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదులో కూకట్ పల్లి %జీమీఖ% కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించ బడుతుందని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికిఅనుమతించడం జరుగుతుందని,10=00 గంటలకు గేట్లు మూసి వేయాలని,ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఈ సందర్భంగా తెలియచేస్తూ అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకు రావాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు హనుమంతు,జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తిర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య - శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష - కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి - విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజనీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.



# టీఎస్ఎస్పీడీసీఎల్ ఇక నుంచి టీజీఎస్పీడీసీఎల్

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాల యొక్క అన్ని అధికారిక కమ్యూనికేషన్‌లలో టీఎస్ కి బదులుగా టీజీ నామకరణాన్ని ఉపయోగిస్తాయి. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర సంస్థలు, స్వయంప్రతిపత్త సంస్థలు , ఇతర ప్రభుత్వ సంస్థలకు తెలంగాణ నామకరణం తక్షణమే టీఎస్ స్థానంలో రాష్ట్ర అధికారిక ప్రాతినిధ్యంగా టీజీ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం శాఖలకు పంపిన మెమోలో, తక్షణమే అమలులోకి వచ్చేలా టీజీని రాష్ట్ర స్థాయిలో అధికారిక సంక్షిప్తీకరణగా స్వీకరించినట్లు ఆమె తెలిపారు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రెండవ ఉద్యమం ప్రారంభమైన ఆకాంక్షలను సముచితంగా ప్రతిబింబిస్తున్నందున, రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నామకరణంగా ఉపయోగించిన టిఎస్‌ని భర్తీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను కోరింది. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో టీఎస్ స్థానంలో టీజీ పేరుతో లోగో మార్చింది ఎస్పీడీసీఎల్. అయితే.. భవిష్యత్ అవసరాలన్నింటికీ కమ్యూనికేషన్ ప్రామాణీకరణ ఉంటుందని, అధికారిక కమ్యూనికేషన్లన్నింటికీ రాష్ట్రాన్ని సూచించే టీజీని ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చీఫ్ సెక్రటరీ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపారు. ఇప్పటికే ఉన్న స్టేషనరీ, పాత టీఎస్ నామకరణం ఉన్న ప్రింటెడ్ మెటీరియల్‌ను పరిశీలించాలని శాఖలను కోరారు. అధికారిక పత్రాల నుండి టీఎస్ యొక్క కాలపరిమితి భర్తీకి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అధికారిక హోదా మరియు కమ్యూనికేషన్ మోడ్‌గా అప్డేట్ చేయబడిన టీజీతో ఓవర్ ప్రింటింగ్‌తో భర్తీ చేయాలని వారిని ఆదేశించారు.

# కిర్గిస్థాన్‌లో చేజారిపోతోన్న పరిస్థితి

మొదటిపేజీ తరువాయి..

కావాలని సలహాలు జారీ చేసింది. స్థానిక నివేదికల ప్రకారం.. పాకిస్తానీ, ఈజిప్టు విద్యార్థులతో స్థానికులకు హాస్టల్‌లో గొడవ జరిగిందని ఇదే హింసకు కారణమైందని తెలుస్తోంది.

కాగా, ఈ గొడవలకు సంబంధించి ముగ్గురు విదేశీయులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉంది, విద్యార్థులు ప్రస్తుతానికి ఇంట్లోనే ఉండాలని సూచించారు' అని భారత కాన్సులేట్ ట్వీట్ చేసింది.కాగా, శుక్రవారం రాత్రి నుంచి ఘర్షణలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. వైరల్ వీడియోలో, ముగ్గురు విద్యార్థులు బాధాకరమైన పరిస్థితిని వివరిస్తున్నారు. స్థానికులు, ఈజిప్టు విద్యార్థుల మధ్య గొడవ తర్వాత గుంపులుగా అంతర్జాతీయ విద్యార్థులపై దాడి చేయడం ప్రారంభించాయని విద్యార్థి ఒకరు చెప్పారు. ఆరుగురు విద్యార్థులు తమ జాతీయతను పేర్కొనకపోయినప్పటికీ దాడికి తెగబడ్డారని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థులకు పోలీసులు సహాయం చేయడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపారని కిర్గిజ్‌స్థాన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలావుంటే, తణుకు ఉండ్రాజవరంకు చెందిన సజ్జా శ్రీకాంత్ కిర్గిస్థాన్‌లో లో ఎంబీబీఎస్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. అక్కడ చిక్కుకున్న వారిలో మంచిర్యాలకు చెందిన నిఖిత, కాకినాడకు చెందిన దయ, రాజమండ్రికి చెందిన పలువురు వైద్య విద్యార్థులు ఉన్నారు. దీంతో వాళ్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమ పిల్లలను ఎలాగైనా సురక్షితంగా కాపాడాలని వేడుకుంటున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967